- ఒక ఉల్లిముక్కను తీసుకోని వాటిపై బాగంలో గల పోర వంటి పారదర్శక పొరను చెమచా సహాయంతో తీసుకోని ఈ పొరను ఉల్లిపోర అని అంటారు.
- ఉల్లిపోరపైన కొన్ని చుక్కల సాఫ్రానిన్ (ఎరుపురంగు) ను పెట్రిడిష్‌లో 30 సెకెండ్ల కాలం వుంచండి. ఇది జీవకణాలకి గులాబి రంగును ఇస్తాయి. వీటిని స్పష్టంగా చూడడానికి సహాయపడును
- పోరకు వున్న అధికరంగును తీసివేయడానికి నీటిలో వుంచి తిస్తేరంగు గాడత తక్కువగును.
- ఇపుడు పటచట బ్రష్‌ను ఉపయోగించి గ్లాస్ స్లైడ్‌పై రంగు వేసి ఉల్లిపోరను జాగ్రత్తగా వుంచండి. గాలిబుడ గలు రాకుండా చూసుకోవాలి.






చిత్రం (a): 2.3 : ఉల్లీపోరను తీయడం

© KTBS NOT TO BE REPUBLISHED

- స్లైడ్ పై ఉల్లిపోర పై ఒక బిందువు గ్లిసరిన్ వేసి గ్లిసరిన్ జీవకణాలు ఎండిపోవడాన్ని నివారిస్తుంది మరియు జీవకణాలు స్పష్టంగా కన్పించడానికి సహాయపడును.
- స్లైడ్‌లో గాలిబుడగలు రాకుండా పోరపై నిదానంగా కవర్‌స్లిప్‌ను సూది సహాయంతో మూయండి.
- కవర్ స్లిప్ అంచులు చూట్టువున్న గ్లిసరిన్‌ను బ్లాటింగ్ పేపర్ ఉపయోగించుకొని మృదువుగా రుద్దండి.
- సూక్ష్మ దర్శిని లేక పెల్డ్ స్కాఫ్ కింద స్లైడ్‌ను పరిశీలించండి దీనిని చిత్రం 2.3c తో పోల్చిచూడండి.
- చిత్రం 2.3c మరియు చిత్రం 2.3d లో మీరు ఏ పోలికను చూస్తారు?



© KTBS NOT TO BE REPUBLISHED

చిత్రం 2.3: (b) గ్లిసరిన్‌లో వున్న ఉల్లిపోరను సూదితో వేస్తున్నది
(c) సూక్ష్మదర్శిని కింద గమనించిన ఉల్లిపోర రచన మరియు
(d) ఇటుకతో చేసిన గోడ


సూక్ష్మదర్శిని కింద మీరు అనేక రచనలను గమనిస్తారు. ఇవి ఉల్లిపోర జీవకణాలు గావున్నాయి. వాటి మధ్య ఖాళీ స్థలం లేకుండా దగ్గరగా జత చేరినాయి. మీ చుట్టు పక్కల గల విభిన్న మొక్కల పత్రాలను గమనించండి. అన్ని మొక్కలు జీవకణాల నుంచి తయారు అయినాయి. వాటిని మీరు చూడవచ్చును. జంతువుల శరీరం దేనితో తయారు అయినాయి అని మీరు భావిస్తున్నారు?

కార్యాచరణం 2.3: మనం ఇపుడు పరిశీలిద్దాం

- శుభ్రమైన నీటితో నోటిని కడగండి.
- శుభ్రమైన టూతోపిక్ తుదిని ఉపయోగించి మీకన్ను కింది భాగాన్ని నిదానంగా రుద్దిండి.
- రుద్దిన బాగాన్ని స్వచ్ఛమైన గాజుస్లైడ్ పై ఒక బిందువు నీటిలో వుంచి మరియు దానిని సమంగా చేయండి.
- స్లైడ్‌లో వుండే వస్తువు పై ఒక బిందువు మీథిలిన్ నిలి (నిలిరంగు ద్రావణం) చేర్చి సూక్ష్మ దర్శిని కింద వస్తువు కన్పించడాన్ని చూడవచ్చు.
- ఒక నిమిషం తరువాత జీవకణం పోడిగా మారకుండా నివారించడానికి స్లైడ్‌లో వుండే వస్తువు పై ఒక బిందువు గ్లిసరిన్‌ను చెర్చండి.
- ఇపుడు వస్తువు పై జాగ్రత్తగా స్వచ్ఛమైన కవర్ స్లిప్‌ను ఉంచి మరియు పేపర్‌ను ఉపయోగించి కవర్ స్లిప్ అంచులు పై గల గ్లిస్‌రిన్‌ను నివారించిండి.
- సూక్ష్మదర్శిని కింద స్లైడ్‌ను పరిశీలించి మరియు మీరు చూసిన దాన్ని మీ నోట్ పుస్తకంలో రాయండి.

మీరు ఏమి గమనించారు? చిత్రం 2.4లో చూపిన విధంగా మీరు బహుభుజాకృతి రచనను గమినిస్తారు. ఇవి మీ నోరు లోపలి పోరను రచించే జీవకణాలు కలవు.

కార్యచరణం 2.2లో ఉల్లిపోరలో జీవకణాలు మరియు కార్యచరణం 2.3 లో మానవుని జీవకణాల మధ్య ఏ పోలికలు మరియు వ్యత్యాసాలను మీరు గమనించారా?



చిత్రం: మానవుని చెంపలోగల కణం

జీవకణాలు మూడు ముఖ్యభాగాలు కల్గినాయి అని మీరు గమనించారా పలుచటి బయటిపోర. కేంద్రబాగం మరియు అందులోని చిన్నరచన. బయటపోరను కణత్వచం అని పిలుస్తారు. మధ్యలో రచనను న్యూక్లియస్ అని అంటారు. ఇది పలుచటిపోరతో అవృతమైనది. జీవకణపోర మరియు

NOT TO BE REPUBLISHED @KTBS

న్యూక్లియస్ మధ్య ప్రదేశంలో కణద్రవ్యంతో నిండివుంది. ఈ మూడు కణపోర, కణద్రవ్యం మరియు కేంద్రకం జీవకణంలో ముఖ్యమైన భాగాలు. ఉల్లిపోర జీవకణాలు కొన్ని జీవకణాల అధిక పోరలను కల్గివుంది. దినిని కణపోరలు అంటారు. జీవకణంలో ఈ రచనల ప్రాముఖ్యత ఏమి? అవి ఏకార్యాలను నిర్వహిస్తాయి?


కణపోర, కణద్రవ్యం మరియు కేంద్రకంని కల్గినది. కణపోర ఒక జీవకణాన్ని వేరుచేస్తుంది. ఇది సూక్ష్మ రం ధ్రాలను కల్గిన మరియు జీవన క్రియలు అవసరమైన పదార్థాల (ప్రవేశం మరియు వ్యర్థ పదార్థాల బయటకి వెళ్ళడానికి అనుకూలంగా ఉటుంది. కణద్రవ్యం జీవ కణం ఇతర ఘటకాలు మరియు కార్బోహైడ్రేట్‌లు, ప్రోటీన్‌లు, కొవ్వులు మరియు ఖనిజలవణాల సమ్మేళనాలను కల్గినది. అనేక జీవన క్రియలు కణ ద్రవ్యం లోపల జరుగుతాయి.

జీవకణంలో జరిగే అన్ని చర్యలను కేంద్రకం నియంత్రి స్తుంది. ఇది పెరుగుదలను కూడా నియం త్రిస్తుంది. వృక్ష కణలు కనిపించే కణగోడ మొక్కలలో కఠినత్వం మరియు శక్తిని కల్గిస్తుంది. దీని కోసం అన్ని జీవకణాలు పరస్పరం దట్టంగా అమరినాయి మరియు దృడమైన ఆకారాన్ని కల్గినాయి.

ఒక అడుగు ముందుకు

మొక్కల అన్ని బాగాలలో జీవకణాలు సన్నని కడ్డీల రూపంలో నిర్మాణాలను కల్గినాయి వీటిని ప్లాస్టిడ్‌లు అని అంటారు. క్లోరో ప్లాస్ట్‌లు కాన్ని ప్లాస్టిడ్‌లు క్లోరోఫిల్‌ను కల్గివుంటాయి. ఇవి అకుపచ్చరంగులో కనపించడానికి సహాయపడును మరియు కిరణజన్య సంయోగ క్రియలో సహాయపడును. ఆకుపచ్చగా లేని భాగంలో అవి పదార్థాల సంగ్రహణిగా సహాయ పడుతాయి. దినిని రిక్తిక అని అంటారు. ఇది వృక్షకణాలలొ ముఖ్యమైన వస్తువులను సంగ్రహించడం. వ్యర్థపదార్థాలన ం బయటికి పంపడం మరియు జీవకణం ఆకారాన్ని కాపాడడానికి సహాయపడును. ఇది మొక్కకు బలం మరియు ఆధారాన్ని ఇస్తుంది. జంతు కణంలో రిక్తికలు సామాన్యంగా వుండవు. ఒకవేళ వుంటే అవి సామాన్యంగా చిన్నవిగావుంటాయి. ఈ చిన్న రిక్తికలు నీటిలో వీలినమైన పదార్థాలను సంగ్రహిస్తాయి. (చిత్రం 2.5) అందువలన జంతుకణం కేవలం ద్రవంతో నింపబడిన సంచికాదు. ఇది అనేక విభిన్న భాగాలతో కూడిన సంకీర్ణ రచన అయినది. ప్రతియొక్క నిర్మాణం తనదైన ప్రత్యేక కార్యాన్ని నిర్వహించడం ద్వారా మొత్తం జీవి పని చేయడానికి అనుకూలంగా వుంటుంది.

© KTBS NOT TO BE REPUBLISHED



చిత్రం 2.3: (a) జంతు జీవకణం

(b) వృక్షకణం

రేఖాచిత్రం (రంగులు జీవకణం వివిధ బాగాలను చూపును)


మనం ఇప్పుడు జీవకణం మూల నిర్మానాన్ని అర్థం చేసుకొన్నాం మరియు వృక్ష మరియు జంతు జీవకణాల ఆకారం మరియు నిర్మాణం రెండునహా మనం అర్థం చేసుకోన్నాం.

వివిధ జంతు కణాలు ఆకారం మరియు నిర్మాణంలో విభిన్నంగా వున్నాయా?


2.1.1 జంతుకణాల ఆకారం మరియు నిర్మాణంలోగల వ్యత్యాసం

మానవుని కండరాలు మరియు నాడీకణం చిత్రం 2.6 a మరియు2.6b లో చూపించడం జరిగింది వాటిలో మీరు చూసిన పోలికలు మరియు వ్యత్యాసాలు ఎవి?

కండరకణజాలం (చిత్రం 2.6 a) కండె ఆకారంలో వుంటే నాడీ కణజాలం (చితం 2.6 b) చాలా పెద్దదిగా వుంటుంది మరియు శాఖలను కల్గివుంటుంది. అదే విధంగా కొన్ని జంతుకణాలు గుండ్రంగా వుంటే మరికొన్ని పొడవుగా మరియు పలుచగా వుంటాయి విభిన్న జీవులలొ జంతుకణాల సంఖ్యలోనూ మార్పు చెందును, జంతు కణాలు పరస్పరం భిన్నంగా ఎందుకు కన్పిస్తాయి? ఒక జంతుకణం ఆకారం మరియు నిర్మాణం వాటి పనికి సంబంధిచినదా?



(a) కండరకణం



(b) నాడీకణం


చిత్రం 2.6 మానవునిలో విభిన్న జీవకణాలు

జీవకణాలు ప్రత్యేక ఆకారం. పరిమాణం మరియు నిర్మాణం వాటి నిర్దిష్ట కార్యాలను నిర్వహించడానికి సహాయపడును అయితే ఈ జీవ కణాలు దేహంలో వివిధ కార్యాలను నిర్వహించడానికి ఏ విధంగా సహాయపడుతాయి? మనం దానిని కనుగోందాం.

© KSEBS NOT TO BE REPUBLISHED

చెంప అంతర జీవకణాలు పలుచగా మరియు మందంగా వుండటాన్ని కార్యచరణం 2.3 లో మీరు గమనించారు. అవి చెంప లోపల ఒక రక్షణాత్మక పొరను రూపొందించాయిఈ న్యూరాన్‌లు అని పిలవ బడే నాడీకణాలు మన దెహంలో సందేశాలను రవాణా చేస్తాయి. పొడవైన ఆకారం మరియు శాఖలుగా నిర్మాణం శరీరంలో వివిధ బాగాలను చేరడానికి మరియు సందేశాలను వేగంగా రవాణా చేయడానికి సహాయ పడునుఈ అదే విధంగా వృక్ష కణజాలాలు కూడ వైవిధ్యాన్ని చూపిస్తాయి మొక్కలలో కూడా జీవకణాలు పొడవుగా శాఖలను రూపొందిస్తాయి అవి మొక్కకు మొత్తం నీటి సరఫరాకు సహాయ పడును.

మీరు 7వ తరగతిలొ జీర్ణవ్యవస్థ గురించి అధ్యయనం చేశారు. జీర్ణ వ్యవస్థలో వివిన్న భాగాలు విభిన్న రకమైన జీవకణాలతో నిర్మితమైనవి. అన్ననాళంలో కండరకణాలు ఒక గుంపుగా కన్పిస్తాయి. ఈ జీవకణాలలో ఒక అల మాదిరి సంకోచ మరియు వ్యాకోచ చలనాల ద్వారా ఆహారం జీర్ణశయానికి చేరుతుంది. కండర కణాలు పలుచగా మరియు కండె ఆకారంలొ వుండడం వలన ఈ విధమైన చలనం సాధ్యమగును జీర్ణశయం విభిన్న కార్యాలను నిర్వహించడానికి వివిధరకాలైన జీవకణాలును సహపోందినాయి. జీర్ణాశయం గోడలలో గల కండరకణాలు ఆహారాన్ని జీర్ణం చేయడానికి సహాయపడునుఈ జీర్ణశయంలో పలి పొరలలొ జీర్ణరసాలు మరియు అమ్లాలను ఉత్పత్తి చేస్తాయి. ఇవి ఆహారాన్ని విభజించడానికి సహాయపడును, ఈ అన్ని జీవకణాలలొ అన్ని పని చేసి జీర్ణ క్రియ చేయడానికి సహాయపడును.



చిత్రం 2.7 జీవి వ్యవస్థల దశలు

2.2 ఒక జీవి శరీరంలో వ్యవస్థల దశలు ఏవి? (Levels of organisation)

ఒక జీవి శరీరంలొ సంకీర్ణ విదానంలొ సంఘటనలు కలవు. ఇటుక గోడల మాదిరి ఘటకాలుగ జీవకణాలు (చిత్రం 2.7a) జీవం మూల ఘటకంగా వున్నది, (చిత్రం 2.7d) ఒకే విధమైన కణజాలాన్ని రూపోందిస్తుంది. (చిత్రం 2.7b) శరీరంలోని ప్రముఖ కార్యాలను నిర్వహించే అవయవ వ్యవస్థలు రూపోందించడానికి అనేక అవయవాలు జతచేరి పని చేస్తున్నాయి, (చిత్రం 2.7d) వ్యవస్థలు వృక్షలేక జంతువులలో సంపూర్ణ జీవిని రూపోందిస్తాయి. (చిత్రం 2.7e) వాటి వ్యవస్థ దశలు ఈ విధంగా కలవు


జీవకణం → కణజాలం → అవయవం → అవయవ వ్యవస్థ → జీవి

ఈ దశలో జీవకణం దశలలొ సరళ నిర్మాణ వ్యవస్థలను మొత్తంగా చేర్చి ఒక సంపూర్ణ జీవిని రూపోందిస్తాయి అని అర్థం చేసుకోవడానికి సహాయ పడును.


© KTBS NOT TO BE REPUBLISHED

సంపూర్ణ జీవులు అండాశయం అనే జీవకణం నుంచి ప్రారంభ మవుతుంది. అన్ని జీవుల అండాశయం జీవకణాలు చేత నిర్మించ బడివుంటుంది మరియు విభజన చెందే అద్భుత సామ్యార్థాన్ని కల్గివుంటుంది. అటువంటి జీవులను ''బహుకణ జీవులు'' అని అంటారు. మానవుడు మరియు మొక్కలు అన్ని జీవులు బహుకణజీవులకి ఉదాహరణ.

ఎపుడైనా విన్నారా.....



ఉష్ణపక్షి గుడ్డు పసుపుబాగం ఒక జీవకణం అయిన సజీవమైన ప్రపంచంలో అతి పెద్ద జీవకణంగా వున్నది. ఇది సుమారు 130 మి.మి. నుంచి 170 మి.మి. వ్యాసాన్ని కల్గినది. గుడ్డు రక్షణకు కవచం మరియు నిరంతర పెరుగు దల సమయంలో జీవకణాన్ని పోషించే తెలుపు ద్రవం.



2.3 సూక్ష్మ జీవులు అనగానేమి?

కొన్ని జీవులు కేవలం ఒకటి లేక కొన్ని జీవకణాల చేత నిర్మితమైవుంటాయి. సాదారణ కన్నులతో చూడడానికి సాధ్యంకాదు. వీటిని సూక్ష్మజీవులు అని అంటారు. బ్యాక్టిరియా మరియు అమీబా లాంటి కొన్ని సూక్ష్మజీవులు కేవలం ఒకే ఒక కణంతో (ఏకకణంతో) నిర్మితమైనాయి. శిలీంధ్రాలు మరియు శైవలాలు ఇతర జీవులు అనేక జీవ కణాలను (బహుకణ) కల్గినాయి. అవి మన చూట్టు నీరు, మట్టి, గాలి, మరియు మన శరీరంలో కన్పిస్తాయి. అయితే వాటి జీవ కణాలు ఏ విధంగా కన్పిస్తాయి. మానవ శరీరంలో వృక్ష మరియు జంతు కణం కంటే భిన్నంగా వున్నాయా? సూక్ష్మజీవుల జీవకణంను చూడడానికి మాత్రమే మనం సూక్ష్మ దర్శినిని ఉపయోగిస్తాం! అవి వాటి పరిమాణంను పెద్దదిగా చూపిస్తుంది. మరియు ఆవి మనకి కనిపించే విధంగా చేస్తాయి. శాస్త్రవేత్తలు తక్కువ దరలో మరియు మడత పెట్టడానికి వీలు అయ్యే కాగి తపు సూక్ష్మదర్శిని లేక పెరిస్కోప్‌ను సహా నిర్మించారు. పెరి స్కోప్‌లు ఉన్నత శక్తి ప్రయోగాల సూక్ష్మదర్శినిల కంటే అదే స్థాయి వివరాలను పొందుపోరిచారు. అందువలన ఇవి సూక్ష్మజీవుల ప్రపంచాన్ని అనేక ప్రజలకి పరిచయం చేశాయి. మనం ఇపుడు సూక్ష్మజీవుల ఆకర్షక ప్రపంచంను సమీపం నుంచి చూద్దాం.

కార్యాచరణం 2.4 మనం ఇప్పుడు అపరిశుభ్ర నీరు/నిల్వవున్న నీరుని గమనిద్దాం


- ఒక పాత్రను తీసుకోని అందులో అపరిశుభ్రనీరు లేక నిల్వ నీరును మీ ఉపాధ్యాయుని సహాయంతో సంగ్రహించండి.

© @KTBS NOT TO BE REPUBLISHED

- పిల్లర్ సహాయంతో ఒక బిందువు నిలువుపున్న లేక అపరి శుభ్ర నీరుని సూక్ష్మ దర్శిని స్లైడ్ పై ఉంచి కవర్ స్లిప్‌ని మూసి మరియు దానిని సూక్ష్మ దర్శిని సహాయంతో వీక్షించండి. అపరిశుభ్రనీరు లేక నిల్వ నీరులో కనిపించే సూక్ష్మ జీవులను గమనించండి.

కార్యాచరణం 2.5 : మట్టి మిశ్రమాన్ని గమనిద్దాం

- సమీపంలో గల పోలం లేక తోటలో నుంచి కొంచెం తేమగల మట్టిని ఒక బీకరులోకి తీసుకోండి. మీ చేతులతో మట్టిని ముట్టకండి. చమచా లేక గరెటను ఉపయోగించండి.
- బీకరుకి కొద్దిగా నీటిని కలపండి మరియు గాజుకడ్డితో కలిపితె ద్రువపు అంచు మట్టి సూక్ష్మకణాలను కల్గివుంటుంది మరియు దినిని మట్టి మిశ్రమం అని అంటారు కొద్ది సమయం దానిని పక్కన పెట్టండి.
- పై పోర నుంచి ఒక బిందువు నీరుని తీసుకోని బిందువును సూక్ష్మ దర్శిని స్లైడ్ పై అనీటి బిందువుని ఉంచండి.
- దాని పై కవర్ స్లిప్‌ను నెమ్మదిగా ఉంచండి. సూక్ష్మ దర్శినిలో వీక్షించండి. (చిత్రం 2.8)



చిత్రం : 2.8 సూక్ష్మదర్శిని సహాయంతో మట్టి మిశ్రమాన్ని వీక్షించడం



కార్యాచరణ 2.4 లో మీరు చూసిన చలెంచే సూక్ష్మ జీవులు మీరు గమనించవచ్చును. మట్టి మిశ్రమంలో సహ సామాన్య కన్నులతో చూడలేని అనేక సూక్ష్మజీవులని కల్గినది అని ఇది సూచిస్తుంది. సామాన్య కన్నులతో చూడలేని జీవులని సూక్ష్మ జీవులు అని పిలుస్తారు.

కార్యాచరణం 2.6 : మనం ఇప్పుడు అధ్యయనం చేద్దాం

8వ తరగతిలో చదువుచున్న విద్యార్థుల ఒక గుంపు కార్యాచరణం 2.4 మరియు 2.5 ను నిర్వహించెను. వారు గ్రంథాలయం మరియు ఇంటర్‌నెట్ నుంచి సమాచారాన్ని సేకరించారు. వారు అపరిశుభ్ర నీరుని గమనించిన అనంతరం పోందిన దత్తాంశాలను పట్టిక 2.1 లో మరియు మట్టిమిశ్రమాన్ని గమనించిన అనంతరం పొందిన దత్తాంశాలను పట్టిక 2.2 లో రాశారు. వారు సూక్ష్మజీవులను ప్రోటోజోవా, శైవలాలు, శిలింధ్రాలు మరియు బ్యాక్టీరియా అని గుర్తించారు. ఈ వర్గానికి చెందిన జీవులను మీరే మైనా గుర్తిస్తే వాటిని రాయవచ్చును.

© KTRS NOT TO BE REPUBLISHED




పట్టిక 2.1 : అపరిశుభ్రమైన నీటిలో వుండే జీవులు

క్ర.సం	చిత్రం	వివరణ
1.	అమీబా (ప్రోటోజోవా) 	ఏకకణ జీవి, చలిస్తుంది అనియత ఆకారం గలదు
2.	ప్యారమీషియం (ప్రోటోజోవా) 	ఏకకణజీవి ఒకస్థలం నుంచి మరొక స్థలానికి చలిస్తుంది. చలనం విశేష అవయవాల ద్వారా చలిస్తుంది.
3.	శైవలాలు 	ఏకకణజీవి. అకుపచ్చరంగు వర్ణకం వలన ఆకుపచ్చరంగలో కనపడును చలనం విశేష నిర్మాణాలద్వారా జరుగును.

@KTBS NOT TO BE REPUBLISHED

పట్టిక 2.2: మట్టి మిశ్రమంలో గల జీవులు


క్ర.సం	చిత్రం	వివరణ
1.	బ్రెడ్‌మోల్డ్ (శిలీంధ్రం) 	క్లోరోఫిల్ రహిత తంతువులు సంచిలాంటి నిర్మాణాన్ని కల్గినది.

2.	మోల్డ్ (శిలీంద్రం) 	క్లోరోఫిల్ లేని తంతువులు చిన్న సంచిలాంటి నిర్మాణాన్ని కల్గినది.
3.	శైవలాలు 	ఆకుపచ్చరంగు క్లోరోఫిల్ కల్గినదండాకారా నిర్మాణాలు
4.	బ్యాక్టీరియా 	దండాకార. అడ్డుకోత చిహ్నంగా. చుట్టలు ఆకారం లేక దండాకార ఒక పోడవైన వెంట్రు కలాంటి నిర్మాణంను కల్గినాయి.

ఈ సూక్ష్మజీవులలో దేనినైనా మీరు గమనించారా లేక విభిన్న మైన జీవులను గమనించారా? మీ నోట్‌బుక్‌లో రాయండి. మరియు మీ తరగతిలో చర్చించండి. పట్టిక 2.1 మరియు 2.2 లో మీరు విభిన్నమైన సూక్ష్మ జీవులను గుర్తించారు. అవి అన్ని చోట్లాకలవు, మరియు మనం వాటిని సూక్ష్మ దర్శిని ద్వారా మాత్రమే చూడగలం, సూక్ష్మదర్శిని అంటే సూక్ష్మజీవులను 100 నుంచి 400 రెట్లు పెద్దదిగా చూపించే పరికరం, సూక్ష్మ జీవులు పరిమాణంలో చిన్ననిగావున్నా అవి మన జీవితంలో ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి.

© KIRS NOT TO BE REPUBLISHED

ఎపుడైనా విన్నారా:



వైరస్‌లు సూక్ష్మ మరియు కణరహితం కలవి. వైరస్‌లు సజీవ జీవకణం లోనికి ప్రవేశించినపుడు మాత్రం అవి తమ సంఖ్యను అధికం చేసు కోంటాయి. అవి మొక్కలు, జంతువులు లేక బ్యాక్టిరియా కణంలోకి వ్యాధులను కలుగజేస్తాయి. మరియు వ్యాధులకి కారణమైతాయి.



2.4 మనం సూక్ష్మ జీవులతో ఏ విధంగా సపర్కం కల్గినాము?




చిత్రం 2.9: పండు పైపోరలో సూక్ష్మ జీవులు పెరుగుచున్నవి.

మనం ఇతర స్థలాలో సూక్ష్మజీవులను చూడగలమా? మనం ఇపుడు చర్చిద్దాం:

నిమ్మ, టమోటా, ఆరెంజ్ లేక ఇంకా ఏవైనా ఆహార పదార్థాలను కొన్ని రోజుల వరకు బయట పెట్టితే చెడిపోవడం మీరు ఏపుడైనా గమనించారా? అవును అయితే వాటిపైన పౌడర్‌వంటి లేక దూది ఆకుల వంటి నిర్మాణాలు పెరగడం మీరు గమనించ వచ్చును (చిత్రం 2.9) అవి సూక్ష్మజీవుల ద్వారా వ్యాధికిలోనవడం వలన ఇది ఏర్పడింది. అయితే ఈ సూక్ష్మజీవుల ఎక్కడనుంచి వచ్చాయి? అవి ఆహారంతో ఏ విధంగా సంపర్కానికి వచ్చాయి?

సూక్ష్మజీవులు నీరు, మట్టి, గాలి లేక కొన్ని ఆహార పదార్థాలు అన్ని స్థలాలలో కనిపించడం వలన ఇవి ఏర్పాడుతాయి.

@KTBS NOT TO BE REPUBLISHED



పత్రాలు, కాండాలు, వేర్లు లేక మొక్క ఇతర ఏదైనా భాగాలపైన పోరలను అన్వేషించడానికి మీరు సూక్ష్మ దర్శినిని ఉపయోగించవచ్చును. మొక్కలు మరియు జంతువులు వలె అధిక వైవిధ్యాన్ని చూపిస్తాయి. సూక్ష్మజీవులు వేడినీట బుగ్గలు మరియు మంచు. ప్రదేశాలలొ తీవ్రవాతావరణ పరిస్థితులలో మరియు మధ్య ఉష్ణోగ్రత వలయంలో కన్పిస్తాయి. వీటిలో కొన్ని జీవులు మన శరీరంలో విశేషంగా మన జీర్ణాశయంలో కన్పిస్తాయి.

మరియు నివశిస్తాయి అని మీకు ఇంతకు ముందే తెలిసింది. మన జీర్ణాశయంలో జీర్ణక్రియకి సహాయపడే అనెక బ్యాక్టరియాలు వున్నాయి అని 7 వ తరగతిలో ''జంతువులలో జీవన క్రియలు'' అను అధ్యాయంలొ మీరు అధ్యయనం చేశారు. మొక్కలు మరియు జంతువుల పలె సూక్ష్మజీవులు ఆకారం పరిమాణం మరియు నిర్మాణంలో మార్పుచెందుతాయి. పట్టిక 2.1 మరియు 2.2 లలో మీరు డండాకార లేక అనియత ఆకారాలుగల సూక్ష్మజీవులను గమనించారు.

సూక్ష్మజీవులు వైవిధ్యతను మన నిత్యజీవితంలో ఏ పాత్ర వహిస్తాయి? పరిసరాలను శుభ్రం చేయడానికి అవి ఏ విధంగా సహాయం చేస్తాయి?

2.4.1 పరిసరాలను శుభ్రం చేయడంలొ ముఖ్య పాత్రను వహిస్తాయి.

ఒక కార్యచరణాన్ని చేయడం ద్వారా దినిని అర్థం చేసుకోనే ప్రయత్నం చేద్దాం.

కార్యాచరణం 2.7 : మనం ఇపుడు ఒక కార్యచరణాన్ని చేద్దాం.

- ఒక ఖాళీ పాత్రను తీసుకొని దాని సగభాగానికి తోటలోవున్న మట్టిని సింపండి.
- పాత్రకి కొన్ని పండ్లు మరియు కూరగాయలు పోరలను చేర్చి అనంతరం దాని పైన మట్టిని ఒక పోరను చెల్లి మరియు దానిని ఒక స్థలంలో వుంచండి.
- 2–3 వారాల అనంతరం కలిగిన మార్పులను గమనించండి.
- పాత్రలో వున్న పదార్థాలలో ఏమైనా మార్పులను గమనించారా?
- పండ్లు మరియు కూరగాయలు గాడరంగు పదార్థాలుగా మార్పు చెందడాన్ని మీరు చూడవచ్చును.

ఇది కర్చన ఎరువుగా మారినది. పోషకాంశాలు అధికంగా వుండి మరియు మట్టిసారవంతాన్ని అధికం చేయడానికి సహాయపడును. పండ్లు మరియు కూరగాయలు కృత్రిమ ఎరువుగా ఏ విధంగా మార్పు చెందాయి?

కార్యాచరణం 2.6 లో మట్టి వివిధరకాల సూక్ష్మజీవులను కల్గినది అని మీరు చూశారు. శీలింధ్రాలు మరియు బ్యాక్టీరియాలు కొన్ని సూక్ష్మ జీవులు మెక్కల



చిత్రం 2.10: సహజ ఎరువు తయారు చేయడం ద్వారా పోషకాంశాలను మరలా ఉపయోగించడం

© KTBS NOT TO BE REPUBLISHED

వ్యర్థాల పైన పరివర్తనం చేస్తాయి మరియు నెమ్మదిగా వాటిని సరళ పోషకాంశాలుగల ఎరువుగా విభజిస్తాయి. మీ పాఠశాలలో లేక మీ ఇంటి సమీపంలో పొలాలలో రైతులు ఎండిన ఆకులు మరియు మొక్కల వ్యర్థాలను సంగ్రహించి గుంతలలో వేయడం మీరు చూసివుంటారు! వారు ఇలా ఎందుకు చేస్తారు అని ఇపుడు మీకు అర్థం అయివుంటుంది. ఇది సహజ ఎరువుని తయారు చేసే విధానం.

మన శాస్త్రీయవారసత్వం

ప్రాచీన భారతీయ గ్రంథాలు విశేషంగా వేదాలు ''క్రిమి'' అనే పదం ఉల్లేఖాలను కల్గినది. దిని అర్థం 'దృశ్యం' (గోచరం) మరియు అదృశ్యం (అగోచర) చేరిన వివిద చిన్న ఘటకాలు వివిధ వైద్య గ్రంథాలు వాటి ప్రయోజనాలు మరియు అపాయ కర పరిణామాలను రాశారు.



ఆథర్వ వేదాలలో కూడా 'క్రిమి' అనే శబ్దాన్ని రాశారు.

పాత్రలో సంగ్రహించిన లేక తోటలో పెరిగిన కూళ్ళీపోతున్న మొక్కలు మరియు రాలిన ఆకులు కోంత సమయం తరువాత చూట్టుపక్కల నుంచి కనిపించకుండా వెళుతాయి, మీరు జాగ్రత్తగా గమనించండి. ఇవి సూక్ష్మ జీవుల చేత విభజన చెంది పోషకాంశాలతో సమృద్ధిగాగల సరళ పదార్థాలుగా మార్పు చెంది వుంటాయి. ఈ పోషకాంశాలు తిరిగి మట్టిలోకి చేరుతాయి. మరియు మొక్కలు బాగా పెరగడానికి సహాయ పడీ సూక్ష్మజీవులు చనిపోయిన జంతువుల దేహాలను కూడా విభజిస్తాయి. దానిద్వారా సూక్ష్మజీవుల వ్యర్థాలను పునఃర్ ఉపయోగం చేస్తాయి మరియు ముఖ్యమైన పోషకాంశాలను నైసర్గికంలోకి తెరిగి తీసుకురావడానికి సహాయపడును. సరియైన వాతావరణం మరియు సరియైన తేమస్థాయిలో సహజ ఎరువులు ఏర్పడుతాయి.

ఇది ఆశ్చర్యం కదా? ఇపుడు బ్యాక్టీరియా మరియు కోన్ని శిలింధ్రాలు మన జీవితంలో ముఖ్య పాత్రను వహించే సూక్ష్మజీవుల రకాలు కలవు అని మీరు అర్థంచేసుకొనివుంటారు. ఈ ఉపయోగ కరమైన బ్యాక్టీరియాలు జంతువుల పేడ మాదిరి వ్యర్థాలను కూడా విభజించగలవు అని గమనించారు. సూక్ష్మజీవులు మొక్కలు పెరుగుదలకి సహాయపడటమే కాకుండా వ్యర్థపదార్థాలను విభజించడం ద్వారా మన పరిసరాలను శుభ్ర పరుస్తాయి అని మనం కార్యచరణం 2.7 ద్వారా తీర్మానించవచ్చును.

భూమిపైన సూక్ష్మజీవులు చురుకుగా లేకపోతే ఏమి జరుగుతుంది. అని ఆలోచించండి?

© KTDS NOT TO BE REPUBLISHED

ఒక అడుగు ముందుకు

బయోగ్యాస్ ఆధారంగా సూక్ష్మజీవులు



భ్యాక్టీరియా మరియు శిలింధ్రాలు లాంటి అనేక సూక్ష్మజీవులు ఆక్సిజన్ రహిత వాతావరణంలో జీవిస్తాయి. ఈ బ్యాక్టీరియాలలో కొన్ని పరిసరాలలో వుండే మొక్కలు మరియు జంతువుల వ్యర్థ పదార్థాలను లేక ఇంటిలో వ్యర్థ నీరుని విభజన చెందించే సామర్థ్యంను కల్గినాయి. ఈ ప్రక్రియలో అవి కార్బన్-డై-ఆక్సైడ్ మరియు అధిక ప్రమాణంలో మీథేన్‌ను కల్గిన వాయువుల మిశ్రమంను విడుదల చేస్తాయి, ఈ వాయువుని వంట చేయడానికి, ఉష్ణం ఉత్పత్తికి, విద్యుత్ ఉత్పత్తికి మరియు వాహనాలను నడపడానికి ఇంధనంగా ఉపయోగిస్తారు!

శాస్త్రవేత్తలు కావండి



డా. అనంద్ మోహన్ చక్రవర్తి (1938-2020) భ్యాక్టీరియాల గురించి అద్యయనం చేసిన శాస్త్రవేత్త. 1971 లో వీరు నూనెను విభజించి పరిసరాలను శుభ్రంచేసెను దినికి సహాయ పడు ప్రత్యేక భ్యాక్టీరియాని అభివృద్ధి చేశారు. వీరి అవిష్కరణకి 1980 సం.లో పెటేంట్ లభించింది. పేటేంట్ అనేది ఒక వ్యక్తిక ఇచ్చే హక్కు. దినివలన వేరే ఏవరు అతని అవిష్కరణలను అనుమతి లేకుండా కాపీ చేయడానికి కాని అమ్మడం కాని సాధ్యం కాదు. కాలుష్యంగల పరిసర సమస్యలను పరిష్కరించడానికి సూక్ష్మజీవులను ఏ విధంగా ఉపయోగిమచవచ్చును వాటి పనిని చూపించారు. విజ్ఞానానికి ఇచ్చిన బహుమతులు మరియు సూక్ష్మజీవులను ఉపయోగించుకోని పరిసరాలను రక్షించడానికి వారిని స్మరించుకోవాలి. సూక్ష్మజీవులు సహాయంతో పరిష్కరించవచ్చును. అని మీరు భావించే ఇతర సమస్యలు ఏవి? సూక్ష్మ జీవులు గల వైవిధ్యత మన వంటగదిలో ఏ విధంగా సహాయపడును?



© KTRS NOT TO BE REPUBLISHED

2.4.2 సూక్ష్మజీవులు మరియు ఆహారం

పంటగదిలో కార్యచరణాలను చేయడం ద్వారా అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేద్దాం.

కార్యాచరణం 2.8 : మనం ప్రయోగం చేద్దాం

- A మరియు B అను రెండు పాత్రలను తీసుకోండి.
- ప్రతిదానిలో 200 గ్రాం. పిండిని (గోధుమ లేక మైదా) తీసుకోని దానికి ఒక చిటికె చెక్కరను కలపండి.
- ఇప్పుడు పాత్ర A లో స్వల్ప ప్రమాణంలో ఈస్ట్ పొడిని చేర్చి మరియు పిండితో బాగా మిశ్రమంచేయాలి.
- పాత్ర B లో ఈస్ట్ లేకుండా ఈ రెండింటి పలితాలను పోలిక చెయవచ్చును.
- రెండు పాత్రలలో గల పిండికి వెచ్చని నీటిలొ కలిపి పిండిని మృదువుగా తయారు చేయండి.
- పిండిని పాత్రలో గుడ్డతో కప్పివుంచి వెచ్చని స్థలంలో వుంచండి.
- 4–5 గంటల అనంతరం రెండు పాత్రలను గమనించండి. పిండి ప్రమాణం వాసన మరియు విన్యాసంలో మీరు ఏమైనా మార్పులను గమనించారా? లేకుంటే ఇంకా కొంత సమయం అలాగే వుంచండి. కొంత సమయం తరువాత ఈస్ట్ లేని పిండిని పోలిస్తే ఈస్ట్ చేర్చిన A పాత్రలో పిండి కోంచెం ఉబ్బివుండడాన్ని మరియు మృధువుగా అయినది మరియు విభిన్న వాసనను కల్గడం మీరు గమనిస్తారు. ఇది ఎందుకు ఏర్పడింది? ఇందులో ఈస్ట్ పాత్ర ఏమి? మనం పిండికి చెక్కర మరియు వెచ్చని నీటిని ఎందుకి కలిపాము?



(a) A - పాత్రలో గల పిండి



(b) B - పాత్రలో పిండి

చిత్రం 2.11 : ఈస్ట్, చెక్కర మరియు వెచ్చని నీరు చేర్చిన తరువాత పిండి ప్రమాణంలో మార్పు.

© KTBS NOT TO BE REPUBLISHED

ఈస్ట్ ఒక రకమైన సూక్ష్మజీవి. ఇది శీలింధ్రాలు అని పిలవ బడే సూక్ష్మ జీవుల గుంపుకి చేరినది. ఈస్ట్ వెచ్చని వాతావరణంలో బాగా పెరుగుతుంది. వాటి పెరుగుదలకి కావలసిన శక్తిని విడుదల చేయడం మరియు జీవ క్రియలను నడవడం ఇతర జీవుల వలె ఈస్ట్ శ్వాసక్రియను జరుపును మరియు ఆహారాన్ని విభజిస్తుంది అని 7వ తరగతిలో ''జంతువులలొ జీవన క్రియలు'' అనే అధ్యాయంను గుర్తుచేసుకోండి.

ఈ ప్రక్రియలో కార్బన్ డై ఆక్సైడ్ విడుదల అవుతుంది. ఇది బోడిపెలను ఉత్పత్తి చేస్తుంది. ఇది పిండిని ఉబ్బెటట్లు చేసి మృదువుగా చేస్తుంది. ఈ ప్రక్రియలో ఈస్ట్ స్వల్ప ప్రమాణంలో ఆల్కహాల్‌ను సహ ఉత్పత్తి చేస్తుంది. ఇది పిండికి విభిన్న వాసనను ఇస్తుంది. ఈస్ట్ ఈ ప్రత్యేక లక్షణాన్ని బ్రెడ్, కేక్‌లు, మొదలైన పదార్థాల

తయారీలో ఉపయోగిస్తారు. ఈస్ట్ జతకి ల్యాక్టోబ్యాసిల్లస్ అను బ్యాక్టీరియాలను ఇడ్లి, దోస, మెదలైన పదార్థాల తయారీలో పిండిని ఉబ్బడానికి సహాయపడును.


కార్యచరనం 2.9 : మనం ఇపుడు తయారు చేద్దాం

- రెండు చిన్న గాజు పాత్రలను తీసుకోని వాటిని A మరియు B అని గుర్తించండి.
- A పాత్రలో గోరు వెచ్చని పాలను మరియు B పాత్రలో చల్లటి పాలని తీసుకొండి.
- ప్రతి పాత్రలోకి ఒక చెంచా పెరుగును చేర్చి చెమచాతో బాగా మిశ్రమం చెయండి.
- రెండు పాత్రలను మూసి A పాత్రను వెచ్చని స్థలంలోవుంచి B ని చల్లటి స్థలంలో (రిఫ్రిజరేటర్‌లో) కొన్ని గంటల సమయం లేక రాత్రివుంచండి.
- గాజు పాత్రలో మార్పులను గమనించండి. మీ ఉహలను మరియు అవగాహనలను పట్టిక 2.4 లో రాయండి.

పట్టిక 2.4: విభిన్న పరిస్థితులలో పాలను ఉపయోగించు కోని పెరుగు తయారయ్యే పరీక్ష

	పాలులో కలిగే మార్పులు		పాలురంగులో ఏర్పడే మార్పులు		సంబంధించిన కారణం
	పాత్ర **A**	పాత్ర **B**	పాత్ర **A**	పాత్ర **B**	
ఉహ					
అవగాహన					

©KTBS NOT TO BE REPUBLISHED



చిత్రం 2.12 : రైజోబియం కల్గిన అలసంద మొక్క వేరు బుడిపెలు

A పాత్రలలో గల పాలు కోన్ని గంటల అనంతరం పెరుగుగా మారడాన్ని మరియు కాంచెం పుల్లగా మారడాన్ని మీరు గమనించండి. అయితే B పాత్రలోని పాలు పెరుగుగా మారలేదు. అయితే అది కోంచెం పుల్లగా కలదు. ఇది ఎందుకు జరిగింది అని మీకు తెలుసా? పెరుగు కోన్ని రకాలైన బ్యాక్టీరియాలను కల్గినది. అందులో ఒకటి **ల్యాక్టోబాసిల్లస్** ఈ బ్యాక్టీరియా పాలలో వుండే చెక్కరని (ల్యాక్టోస్) తీసుకొంటుంది. విచ్చిన్నం చేసి పాలను పెరుగుగా మార్చును. ఆల్కోహాల్‌ను ఉత్పాదించే బదులు, ఈస్ట్ లాగా ఈ బ్యాక్టీరియాలు ల్యాక్టిక్ అమ్లాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఇది పెరుగుకి పుల్లటి రుచిని ఇస్తాయి. ఈ బ్యాక్టీరియాలు వెచ్చని వాతావరణంలో బాగా పెరుగుతాయి. అందువలన A పాత్రలో పెరుగు ఉత్పత్తి అవుతుంది కాని B లో కాదు.

మనం సూక్ష్మ జీవులని ప్రోటోజోవా, శిలింధ్రాలు, బ్యాక్టీరియా మరియు శైవలాలు అని వివిధ వర్గాలుగా వర్గీకరించాము, చిత్రం 2.12 లో చూపిన విధంగా రైజోభియం అను బ్యాక్టీరియాలు వేర్లలో వుంటాయి. ద్విదళ మొక్కలైన వేరుశెనగబఠాణీ మొక్కల వేర్లలొ రైజోబియం బ్యాక్టీరియాను కల్గిన బుడిపెల వేర్లు కల్గివుంటాయి. ఈ బ్యాక్టీరియాలు గాలి నుంచి నైట్రోజన్ సంగ్రహించి మొక్కలకి ఉపయోగపడుతాయి. రసాయనిక ఎరువులు లేకుండా మొక్కలు బాగా పెరగ డానికి ఇవి సహాయపడును. అందువలన రైతులు ద్విదళ బీజ మొక్కలను ఇతర పంటల జతలో పెంచుతారు. ఇది మట్టిలో నత్రజనిని సహజంగా పెంచుతుంది మరియు తరువాత పంటకి మట్టిని ఆరోగ్యవంతంగా చేస్తుంది.

2.4.3. అద్భుతమైన సూక్ష్మ శైవలాలు : నీటిలొ గల సూక్ష్మ సహాయకారులు

సూక్ష్మశైవలాలను సూక్ష్మ దర్శిని సహాయంతో మాత్రమే చూడగలం నీరు, మట్టి, గాలి మరియు మొక్కలపైన నివాసం చేసే వృక్ష జీవులు. ఇవి సూర్యకాంతిని ఉపయోగించుకోని తమ ఆహారాన్ని తామే తయారు చేసు కొంటాయి. దినిని చేసే సమయంలో అవి ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. మరియు భూమిపై గల ఆక్సిజన్ ఉపయోగంలో అర్ధభాగం కంటే అధికంగా ఉత్పత్తి చేస్తాయి. అవి అధిక పోషకాంశాలను కల్గివుంటాయి మరియు అనేక జలచర జీవులకి ఆహారంగా వుంటాయి.


స్పిరులెనా, క్లోరెల్లా మరియు డయాటమ్స్ వంటివి మానవులకి ఆరోగ్యంగా వుండడానికి మరియు ఔషధాలలొ ఉపయోగిస్తారు. సూక్ష్మ శైవలాలు నీటిని శుభ్ర పరచడానికి ఉపయోగిస్తారు. జైనిక ఇంధన తయారీలొ ఉపయోగిస్తారు.

కాలుష్య నియంత్రణలోనూ మరియు భూమిపై ఆక్సిజన్ సమతులనం కాపాడడంలో ఈ జీవులు ముఖ్య పాత్రను పోషిస్తాయి.

@KTRS NOT TO BE REPUBLISHED

ఎప్పుడైనా విన్నారా:

స్పిరులినా అనే సూక్ష్మ శైవలాన్ని దాని ఆరోగ్య ప్రయోజనాల వలన అద్భుత ఆహారం అని పిలుస్తారు, స్పిరులినా మన శరీరానికి కావలసిన విటమిన్ బి 12 ఉత్తమ మూలం. ఇది దాని శరీర పరిమాణంలో 60 శాతం కంటే అధికంగా ప్రోటీన్ స్వల్ప ప్రమాణంలో క్రోవ్వులు మరియు చెక్కరని కల్గినది.



ప్రస్తుత రోజులలో స్పిరులినా వ్యవసాయం జీవనో పాధిగా సాగు చున్నది. ఈ కింది దశలను అనుసరించడం ద్వారా మీరు స్పిరులినాను సులభంగా పెంచవచ్చును.



1. సూర్యకాంతి నుంచి దూరంగా వుండే వెలుతురు కల్గిన స్థలంలో స్పష్టమైన గాజు తోట్టిని స్థాపించండి.

ఎప్పుడైనా విన్నారా:

2. నీడను ఏర్పరిచే వస్తువుతో తోట్టీను మూయండి.
3. తోట్టీను అపరిశుభ్ర నీటితో నింపండి.
4. సజీవంగల స్పిరులినాను తోట్టిలో చేర్చండి.
5. పెరుగుచున్న స్పిరులినాను వారానికి రెండు సార్లు కలపండి.
6. 3-6 వారాల అనంతరం ఉత్తమ గుడ్డను ఉపయోగించి శోధించడం ద్వారా తోట్టిలోని స్పిరులినాను పొందవచ్చు ఆహార భద్రత మరియు జీవనోపాధిని పెంపొందించు కోవడానికి సూక్ష్మ శైవలాల పెరుగుదల ఉత్తమ పద్ధతి.




2.5 : జీవకణాన్ని జీవ మూల ఘటకం అని ఎందుకు పరిగణిస్తారు?

అన్ని జీవుల శరీరం జీవకణం అని పిలవబడే చిన్న మూల ప్రమాణంతో నిర్మితమైనది. జీవులకి వివిధ కార్యాలు నిర్వహించడానికి సహాయపడే వివిద ఘటకాలు ఒకే జీవకణాన్ని కల్గివుంటాయి. అన్ని మెక్కలు మరియు జంతువులు దేహం అనేక జీవకణాలతో నిర్మితమైనాయి. అందువలన వాటిని బహుకణ జీవులు (అనేక కణాలతో) అని పిలుస్తారు. బహుకణ జీవులలో జీవకణాలు ప్రత్యేకంగా విశేష కార్యాలను నిర్వహిస్తాయి.

© KTRS NOT TO BE REPUBLISHED

భ్యాక్టిరీయా మరియు ప్రోటోజోవాలతో సహా కొన్ని సూక్ష్మజీవులు కేవలం ఒక జీవకణంతో నిర్మితమై వుంటాయి. వీటిని ఏకకణ జీవులు అని అంటారు. అవి తమ జీవనం కోసం అన్ని కార్యాలను ఒకే కణం లో నిర్వహిస్తాయి.



చిత్రం 2.13: న్యూక్లియర్డ్ ప్రదేశాన్ని చూపించే భ్యాక్టీరియా జీవకణం.

శైవలాలు మరియు శీలింధ్రాలు ఒకటి కంటే ఎక్కువ జీవ కణాలతో నిర్మితమై వుంటాయి. ఉదాహరణకి ఈస్ట్, ఒక ఏకకణ శీలింధ్రం, మోల్డ్ ఒక బహుకణ శీలింధ్రం.

జంతు మరియు వృక్ష జీవకణాల మాదిరిగా. సూక్ష్మ జీవులు జీవకణాలను సహ కల్గినాయి. శీలింధ్రాల జీవకణాలు అధిక కణగోడను కల్గినాయి. అయితే ఆవి క్లోరోఫ్లాస్ట్లను కల్గిలేవు. అందువలన కిరణజన్య సంయోగ క్రియా ద్వారా తమ ఆహారాన్ని తామే తయారు చేసుకోలేవు. భ్యాక్టిరియా నిర్దిష్ట కేంద్రకం మరియు కేంద్రక పోరను పొందలేదు. దాని బదులుగా అవి న్యూక్లియార్డ్ని కల్గివుంటాయి. ఈ లక్షణాలు వాటని ఈస్ట్, ప్రోటోజావా, శైవలాలు, శీలింధ్రాలు. మెక్కలు మరియు జంతువుల జీవకణాల కంటే ప్రత్యేకంగా వుంది.

మనం ఇక్కడ కొన్ని మూలభూత జీవకణ నిర్మాణాలను మాత్రమే చూశాము. జీవకణం ఇతర భాగాలను కల్గివుంది. వాటి గురించి మీరు పై తరగతులలో అధ్యయనం చేస్తారు. ఈ బాగాల గురించి అధ్యయనం చేయడానికి అధిక సామార్థ్యం కలిగిన సూక్ష్మ దర్శినిలు కావలెను. ఎలక్ట్రాన్ సూక్ష్మ దర్శిని జీవకణాన్ని సుమారు 10,00,000 రెట్లు పెద్దదిగా చూపుతుంది. అందులో మనం కణంలోని అన్ని బాగాలను స్పష్టంగా చూడవచ్చను. సూక్ష్మజీవులు చేరి అన్ని జీవులు ఒకటి లేక అంతకంటే ఎక్కువ కణాలతో నిర్మితమయినాయి అని మీరు అర్థం చేసుకొన్నారు. జీవకణాల పరిమాణం. ఆకారం మరియు నిర్మాణంలో భిన్నంగా వుంటాయి. వృక్ష మరియు జంతు కణాలలో కొన్ని వ్యత్యాసాలును కల్గివున్నాయి. ఈ వ్యత్యాసాలు అర్థంచేసుకోవడం ద్వారా ఈ జీవులు ఏ విదంగా విభిన్నంగా కార్యం నిర్వహిస్తాయి అని మనం అధ్యయనం చేయవచ్చు.

ఈ అధ్యయనంలో మనం ఉపయోగకరమైన సూక్ష్మ జీవులు గురించి నేర్చుకోన్నాం. మానవులతో పాటు వృక్ష మరియు జంతువులలో వ్యాధులను కలిగించె కొన్ని సూక్ష్మ జీవులు కలవు. వాటి గురించి తరువాత అధ్యాయనాలలో నేర్చుకొందాం.



ముఖ్యాంశాలు :

- సూక్ష్మజీవులు చిన్న పరిమాణం గల జీవుల సాధరణ కన్నుకి కనిపించవు.
- అవి అన్ని రకాల పరిసరాలలో నివశిస్తాయి మరియు మొక్కలు మరియు జంతువుల శరీరంలో కనిపిస్తాయి.
- అవి ఏకకణ లేక బహుకణ జీవులు. భ్యాక్టీరియా మరియు ప్రోటోజోవాలు ఏకకణజీవులు. శిలింద్రాలు ఏకకణ లేక బహుకణజీవులు. మొక్కలు మరియు జంతువులు బహుకణజీవులు.
- జీవకణం జీవి యొక్క మూల ఘటకం.
- అన్ని జీవులు కణంతో నిర్మితమైనాయి జీవకణం వివిద ఘటకాలను కల్గినది.
- ఒక ప్రత్యేక జీవకణం కణపోరనుంచి అవృత్తమై వుంటాయి కణ ద్రవ్యంనుంచి నిండిన మరియు న్యూక్లియస్‌ను కల్గివుంది. వృక్ష, శిలింద్ర మరియు భ్యాక్టీరియా జీవకణాలు కణపోర చూట్టూ కణకవచం అనుపోరను కల్గివున్నాయి. భ్యాక్టిరియా నిర్దిష్ట కేంద్రకాన్ని కల్గివుండదు.
- జీవకణాలు ఆకారం మరియు పరిమాణంలో భిన్నంగా వుంటాయి.
- భ్యాక్టీరియా, శిలింధ్రాలు మరియు ప్రోటోజోవాలు విభిన్న రకమైన సూక్ష్మజీవులు.
- వైరస్‌లు కూడా పరిమాణంలో చిన్నవిగా వుంటాయి కాని అవి ఇతర సూక్ష్మ జీవులకంటే భిన్నమైనది ఎందుకనగా అవి అతిదేయి జీవులలో మాత్రమే సంతానోత్పత్తిని చేస్తాయి.

@KTBS NOT TO BE REPUBLISHED


- సూక్ష్మ జీవులు మనకి ఉపయోగ కరమైనవి మరియు హానికరమైనవి.
- కొన్ని సూక్ష్మజీవులు వృక్ష మరియు జంతు వ్యర్థ పదార్థాలను సరళ పదార్థాలుగా విభజించి పరిస రాలను శుభ్రపరుస్తాయి.
- కొన్ని సూక్ష్మజీవులు బఠాణి, వేరుశెనగ వంటి ద్విదల బీజ మెక్కల వేర్లలొ బుడిపెలలొ నివశిస్తాయి. అవి వాతవారణంలొని నత్రజనిని పీల్చుకోని మట్టిని సారవంతంగా చేస్తాయి.
- ఈస్ట్‌లు శిలింధ్రాలు దినిని బ్రెడ్, కేక్, పేస్ట్రీ, ఇడ్లి, దోస మరియు బేకరి పదార్థాల తయారాలో ఉపయోగిస్తారు.
- ల్యాక్టోబాసిల్లస్‌ను ఇంటిలో పెరుగు తయారు చేయడానికి మరియు ఆహార పదార్థాల కిణ్వ ప్రక్రియలొ ఉపయోగిస్తారు.

కూతుహలాన్ని పెంపొందించుకోండి

1. జీవకణంలోని వివిద బాగాలను కింద ఇవ్వడం జరిగింది. జంతుకణంలో మాత్రమే. అన్ని మూడు జీవ కణాలలొ సామాన్యంగా. భ్యాక్టీరియా జీవకణంలో మాత్రమే

   వృక్ష కణంలో మాత్రమే

   కింది రేఖా చిత్రంలొ వాటని సరియైన స్థలంలో రాయండి.



న్యూక్లియస్	కణద్రవ్యం
క్లోరోప్లాస్ట్	కణకవచం
కణపోర	న్యూక్లియాడ్

2. అనంది రెండు పరీక్షనాళికలను తీసుకొని వాటిని A మరియు B అని గుర్తించెను. వారు ప్రతి పరీక్షనాళికకి రెండు చెమచాల చెక్కర ద్రావణాన్ని కలిపారు. పరీక్ష నాళిక B కి ఒక చెమచా ఈస్ట్‌ను జత చేశారు. అనంతరం సగభాగం గాలివున్న రెండు బెలూన్‌లను ప్రతి పరీక్ష నాళిక మూతికి వేశారు. వారు ఈ ప్రయోగాన్ని సూర్యకాంతికి దూరంగా వెచ్చని స్థలంలో వుంచాలి.

i. 3-4 రోజుల తర్వాత ఏమవుతుందని మీరు ఉహిస్తారు? పరీక్షనాళిక B కి జత చేసిన బెలూన్‌లో గాలి అధికంగా వుందని గ్రహించారు. దినికి సరియైన వివరణ ఏమి?


   a) పరీక్షనాళిక B లోపల గాలిని విస్తరించి మరియు ఇది బెలూన్‌ను నీటి ఆవిరితో నిండివుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

b) వెచ్చని వాతావరణం పరీక్షనాళిక B లో గాలి విస్తరించి మరియు ఇది బెలూన్‌లో వుంది బెలూన్ పరిమాణం పెరిగింది.

c) ఈస్ట్ పరీక్ష నాళిక B లో ఒక వాయువును ఉత్పత్తి చేసింది. అది బెలూన్‌ను పెద్దదిగా చేసింది.

d) చెక్కర వెచ్చని గాలితో రసాయన చర్యజరిపి వాయువును ఉత్పత్తి చేసింది అంతిమంగా బెలూన్ పరిమాణం పెద్దదిగా అయినది.



చిత్రం 2.14 : ప్రయోగ వ్యవస్థ

ii. అనంది కోద్ది బాగం సున్నపునీరు కలిగిన మరోక పరీక్ష నాళికను తీసుకోని వాయువు బయటకి రాకుండా పరిక్షనాళిక B నుంచి బెలూన్‌ను తీసి సున్నపునీరు కలిగి పరీక్షనాళికకు జతచేసి బాగా కదలించెను. వారు ఏమి కనుగొనడానికి ప్రయత్నిస్తున్నారు అని మీరు భావిస్తారు?

3. ఒకరైతు తనపొలంలో గోధుమ పంటను పెంచుతున్నాడు. మంచి దిగుబడిని పొందడానికి అతను నేలకి నైట్రోజన్ కలిగిన రసాయన ఎరువులను వేశెను. పక్కపొలంలో మరొక మహిళా రైతు ధాన్య పంటలను పండిస్తాంది. అయితే ఆరోగ్యకరమైన పంటలను పొందటానికి నైట్రోజన్ కలిగిన ఎరువులను చేర్చలేదు. మీరు కారణాలను అలోచించవచ్చను.

4. స్నేహల్ తన తోటలొ A మరియు B అను రెండు గుంతలను తీసి. A గుంతలో పండ్లు మరియు కూరగాయల కవచాలను వేసి ఎండిన ఆకులతో కప్పెను. B గుంతలొ అదేవిదమైన వ్యర్థాలను వేసి అయితే ఎండిన ఆకులను వేయలేదు. వారు రెండు గుంతలను మట్టితో పూడ్చాడు, 3 వారాల వరకు గమనించారు, వారు దీనిని పరిక్షించడానికి ప్రయత్నిస్తున్నారు?

5. ఈ కింది సూక్ష్మ జీవులను గుర్తించండి.

i) నేను అన్ని రకాల పరిసరాలలొ మరియు మీ జీర్ణాశయంలో నివశిస్తాను.

ii) నేను బ్రెడ్ మరియు కేక్‌లను మృదువుగా చేస్తాను.

iii) నేను ద్విదళ బీజ మెక్కల వేర్లలో నివశిస్తాను మరియు వాటి పెరుగుదలకి పోషకాంశాలను అందిస్తాను.

6. సూక్ష్మజీవుల పెరుగుదలకు అనువైన వాతావరణం. గాలి మరియు తేమ అవసరం అని పరిక్షించే ఒక ప్రయోగాన్ని చూపండి.

© KSCERT NOT TO BE REPUBLISHED

7. రెండు బ్రెడ్ ముక్కలని తీసుకోని ఒక ముక్కను సింక్ సమీపంలో ఉంచండి. రెండవ ముక్కను రిఫ్రిజరేటర్‌లో వుంచండి. మూడు రోజుల తరువాత పోలికలను చూడండి. మీ అవగాహనలను రాయండి. మీ అవగాహనలకి కారణాలను ఇవ్వండి.


8. పెరుగును ఉపయోగిమచకుండా ఒకరోజు ఉంచితే అది పుల్లగా మారును అని ఒక విద్యార్థి గమనిస్తాడు. ఈ ఆవగాహనకి రెండు కారణాలతో వివరించండి?

9. చిత్రం 2.15 లో ఇచ్చిన ప్రయోగాన్ని గమనించి మరియు ఈ కింది ప్రశ్నలకి జవాబులు రాయండి.

   i) ఫ్లాస్క్ A లో గల చెక్కర ద్రావణం ఏమి అవుతుంది?

   ii) నాలుగు గంటల అనంతరం పరిక్షనాలిక B లొ మీరు ఏమి గమనించారు? ఇది ఎందుకు ఏర్పడినది?

   iii) ఫ్లాస్క్ A లో ఈస్ట్‌ను జతచేయకపోతే ఏమి జరుగును.



చిత్రం 2.15: ప్రయోగ వ్యవస్థ

© KTBS NOT TO BE REPUBLISHED



ఇంతవరకు మీరు అభ్యసించిన అంశాల ఆధారంగా కోన్ని ప్రశ్నలను తయారు చేయండి.

.....

.....

.....


.....

అవిష్కరించండి, ప్రదర్శించండి మరియు చర్చించండి.

భారతదేశం జైవిక వాయువును ఉత్పత్తి చేయుటలొ సుదీర్ఘ చరిత్రను కల్గివుంది. మన ప్రాచీన జైవిక వాయువు స్థావరాన్ని 1850 లో ఉత్తారానా స్థాపించారు. భారత ప్రభుత్వం నూతనంగా నవీనకరించే ఇంధన సచివాలయాన్ని ప్రారంభించిన జైవిక వాయువు కార్యక్రమాల గురించి తెలుసుకొండి.

ఉడికించిన సోయాబీన్ మరియు ఉడకని వెదురు చిగురుల ఆహార పదార్థాలను భారత దేశంలో సాంప్రదాయక ఆహార పదార్థాలుగా సేవిస్తున్నారు. మీ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహాయంతో ఈ

సాంప్రదాయక ఆహార పదార్థాల గురించి అధ్యయనం చేసి వాటిని తయారు చేసే విధానం. ఆహారం కిణ్వనం చేయడానికి కారణమైన సూక్ష్మ జీవులు మరియు కిణ్వన ఆహార పౌష్టికాంశాల గురించి వాటి ప్రాముఖ్యతను కనుగోనండి.



భూత అద్దం / సూక్ష్మ దర్శినిని ఉపయోగించి శిలింధ్రాలైన పుట్టగోడుగు వివిద బాగాలను అధ్యయనం చేయండి. పై తరగతి విద్యార్థుల సహాయంతో మరియు మీ పాఠశాల ప్రయోగశాలలో సూక్ష్మ దర్శిని కింద పుట్టగోడుగులోని వివిద బాగాలను వాటి అంతరిక నిర్మాణాలను అన్వేషించండి.

ఒక నూతన పారిశ్రామిక వేత్తతో సంభాషణ జరిపి మరియు పుట్టగోడుగుల పెంపకాన్ని వాటి దశలను నేర్చుకోండి.


మీ స్నేహితులు రచించిన ప్రశ్నలను గమనించి వాటికి జవాబులు వ్రాయడానికి ప్రయత్నించండి.

.....

.....

.....

.....



@KTBS NOT TO BE REPUBLISHED

BULLETIN BOARD



ఆరోగ్యం : ప్రత్యేక నిధి
Health: The Ultimate Treasure

3

A2B8Z8

@KTBS NOT TO BE REPUBLISHED

పరిశోధించు మరియు పర్యాయంగా అలోచించు

- సాధారణ జలుబుకి మీ శరీరం ఏ విధంగా ప్రతిక్రియను చూపుతుంది?
- ప్రస్తుత రోజులలో మనం పోలియో వ్యాప్తిని చాలా తక్కువగా చుస్తున్నాం. అయితే మదుమేహం మరియు హృదయ సంబంధ వ్యాదులు ఎక్కువ అయినాయి. ఎందుకు?
- వాతావరణంలో కల్గిన మార్పులు నూతన వ్యాధులుకి కారణంకావచ్చు?
- ఒత్తిడి లేక అలోచనలు మనపైన ఏ విధంగా పరిణామం చూపును మరియు మన అనారోగ్యానికి కారణమవు తుందా?
- వేగంగా వ్యాదులు వ్యాపించే సమయంలో కోన్ని సమూహల ప్రజలు వేరేవారి కంటే అధికంగా బాధితులు అవుతారు.
- **మీ ప్రశ్నలను పంచుకోండి.**

_____

_____?



3.1 ఆరోగ్యం : ఇది వ్యాధిగ్రస్తులు కావడం కంటే ఎక్కువే?

సూచనా ఫలకలో గల వార్తలు మన దేశ ప్రజల ఆరోగ్యం గురించు ఏమి చేబుతాయి? ఆరోగ్యకరంగా వున్నాము అంటే ఎటువంటి రోగాలు లేవు అనా? ఆరోగ్యం శరీరకంగా ఉత్తమం గావుండి. ఋణాత్మక అలోచనలను కల్గి మరియు ఉత్తమ సంబంధాలను కల్గివుండడాన్ని కూడా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులు తమ దేహ ఆరోగ్యాన్ని కాపాడుకుంటారు. ఋణాత్మక అలోచనలను కల్గివుంటారు. మరియు సామాజిక జీవన విధానాన్ని అనందిస్తారు. ఆరోగ్యంగా వుండడం అంటే నిజంగా ఏమి అని మనం అన్వేషిద్దాం.

కార్యాచరణం 3.1 : మనం ఇపుడు చదువుద్దాం

8వ తరగతి విద్యార్థి నగరంలోని మరోక నూతన పాఠశాలకి బదీలి అయినాడు. స్నేహితులు లేని మరియు నిరంతరం పనిలో వుండే తల్లిదండ్రులతో పాటు తన నూతన పరిసరాలలో అతను ఓంటరి తనాన్ని అనుభవించెను. దినిని తప్పించడానికి అతను తమ పోన్ మరియు ఇంటర్‌నెట్‌లో చాలా సమయం గడిపెను. అయితే ఇది అతనికి చెడు అభ్యాసనాన్నిలిపి వేశేను. ఇది అతనికి చెడు ప్రభావం చూపెను, ఇది అతనికి తలనోప్పిగా మారెను, అతను తన శరీర బరువును కోల్పోయను. అతనికి మంచి నిద్రను పోందడానికి సాధ్యంకాలేదు. పోన్‌ను ఉపయోగించడం తగ్గించడం మరియు మార్గదర్శ కున్ని కలవమని వైధ్యులు సలహా ఇచ్చారు. స్నేహితులను చేసు కోవడం మరియు అతని ఆరోగ్యాన్ని మెరుగు పర మకోవడం కోసం పాఠశాలలో మార్గదర్శ కులని అతనికి సహాయ పడే వ్యవస్థ చేశారు.

అలోచించండి మరియు ప్రతిక్రియించండి : ఆ విద్యార్థి ఆరోగ్య సమస్యలకి కారణమేయి? అతని అలవాట్లు మరియు చూట్టుపక్కల గల వాతావరణం అతని యోగ క్షేమాలపై ఏ విధంగా ప్రభావం పడ్డాయి?

ఆరోగ్యంగా వుండడం అంటే కేవలం వ్యాధి లేని స్థితికాదు. బదులుగా దైహికంగా. మానసికంగా మరియు సామా జికంగా సంతోషంగా వుండడం. అని అర్థం అని ప్రపంచ ఆరోగ్య సంస్థ **(WHO)** వ్యాఖ్యానించింది. ఆరోగ్యవంతమైన వ్యక్తి వివిధ కార్యాలను అధిక ప్రభావితంగా నిర్వహించవచ్చు మరియు విభిన్న మరియు కష్టకరమైన సందర్భాలను ఉత్తమంగా నిర్వహిస్తారు. ఆరోగ్యవంతుడైన వ్యక్తి సమాన మనుష్యల గుంపులు మరియు సమాజంలోని ఇతర వ్యక్తులతో మంచి సంబంధాలను కల్గివుంటాడు. ఆరోగ్యం గురించి ఇంకోంచెం అర్థంచేసుకొందాం.



చిత్రం 3.1 : ఆరోగ్యకర అంశాలు మానసిక, దైహిక, సామాజిక

© NCERT NOT TO BE REPUBLISHED

మన వైజ్ఞానిక చరిత్ర : నిజమైన ఆరోగ్యం దేహం మనస్సు మరియు చూట్టూ గల పరిసరాలతో సమతుల్యం అని ఆయుర్వేదం మనకి నేర్పుతుంది.

జాతీయ ఆయుష్ సంస్థ :

దినచర్య మరియు మాసిక చర్య (నెలరోజుల చర్య) అనుసరించే ఈ సమతులనాన్ని కాపాడుకోవడం కోసం సహాయం చేస్తుంది ఒకరు ప్రకృతికి (దేహనిర్మాణం) సూక్తమైన తాజా. ఆరోగ్యకర ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం, తగిన వ్యాయామం పరిశుభ్రత, విశ్రాంతి, నిద్ర మరియు ప్రశాంతమైన మనస్సు ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది, మోగా, ధ్యాన మరియు ప్రాణయామల వంటి అలవాట్ల ద్వారా ఆరోగ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చను.



3.2 మనం ఏవిధంగా ఆరోగ్యంగా వుండవచ్చును?

ఆరోగ్యంగా వుండడం అంటే పౌష్టిక ఆహారాన్ని భుజించడం ప్రశాంతతను కాపాడుకోవడం, పరిశుభ్రమైన పరిసరాలలో నివశించడం. ప్రతిరోజు వ్యాయామం చేయడం, మంచిగా నిద్రించడం కుటుంబం మరియు స్నేహితులతో సమయం గడపడం మరియు ఋణాత్మక ఆలోచనలను కల్గివుండడం. మనల్ని మనం ఆరోగ్యంగా వుండడానికి ఏమి చేయాలి మరియు ఏమి చేయకూడదు?

© IGTRS NOT TO BE REPUBLISHED

కార్యచరణం 3.2 : పట్టీచేద్దాం

మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేక పెద్దవారు అనుసరిస్తూమీలో మీరు ప్రోత్సాహించుకోనే కొన్ని ఉత్తమ అభ్యాసాలను పట్టీ చేయండి. వీటిలో ఎన్ని అలవాట్లు మీ దైనందిన దిన చర్యలో బాగంగా వున్నాయి? మీరు దేనిని అనుసరించడానికి ప్రారంభం చేస్తారు? దానిని ఈ కింది పట్టికలో చేర్చండి.


- మీ వైయుక్తిక పరిశుభ్రతను పాటించండి మరియు ప్రశాంత తను కాపాడుకోండి.
- ఆరోగ్యకరమైన మరియు సమతుల్యం కల్గిన ఆహారాన్ని సేవించండి.
- ప్రతిరోజు వ్యాయామాన్ని చేయండి.
- ప్రతిరోజు విశ్రాంతి పొందడం లేక ధ్యానం చేయడానికి సమయాన్ని కేటాయించండి.
- ఇపుడు మీ ఆరోగ్యనికి మంచివి కాని అభ్యాసాల గురించి అలోచించి ఈ కింది పట్టికకి మరికొన్ని చేర్చండి.
- మోబైల్ పోన్ మరియు ఇతర డిజిటల్ వస్తువులతో అధిక సమయాన్ని గడపడం.

- ప్రతిరోజు ఫాస్ట్‌ఫుడ్ (fast food) తక్కువ పోషకాంశాలు కలిగిన (Junk food) ను తీసుకోవడం.
- చాలా సమయం రాత్రిపూట అర్ధరాత్రి తరువాత నిద్రపోవడం.
- ఆహారాన్ని ప్రత్యేకంగా ఉదయం అల్పాహారాన్ని తప్పించడం.
- మన శరీరం మరియు మనస్సు గురించి శ్రద్ధను చూపడం ముఖ్యం. ఆరోగ్యకరమైన అలవాట్లు, ఆరోగ్యకరమైన శరీరం, ఆరోగ్యకరమైన మనస్సు అరోగ్యాన్ని పెంపొందిస్తాయి.

మీ పరిశీలనలును మీ స్నేహితులు మరియు ఉపాధ్యాయులతో చర్చించి మీరు పాల్గొన్న కార్యచరనం మరియు నీవు చేసిన చర్చలతో మన ఆరోగ్యం అనేక అంశాలపైన అదారపడివుంది అని మీరు తెలుసుకోవచ్చును, ఈ అంశాలు మన జీవనశైలి మరియు మన పరిసరాల (మన చుట్టు పక్కల) ప్రభావం ఉంటుంది.

3.2.1 ఆరోగ్యకరమైన జీవనశైలిని కాపాడుకోండి.

- అధిక మొత్తంలో పండ్లు, కూరగాయలు మరియు ధాన్యాలు కల్గిన సమతుల్యం కల్గిన ఆహారాన్ని రోజూ తీసుకోండి.
- సంస్కరించిన కోవ్వుగల ఆహార పదార్థాలు లేక చెక్కర అంశాలు కల్గిన ఆహారం మరియు శీతల పానీయాలను తీసుకోకండి.
- ఆట స్థలంలో అడడం ద్వారా, నడవడం, సైకిల్ తోక్కడం లేక వ్యాయామం చేయడం ద్వారా దైహికంగా ఉల్లసంగా వుండవచ్చును.
- కాలుష్య ప్రాంతాలలో తక్కువ సమయం వుండి అరణ్య ప్రదేశాలలో ఎక్కువ సమయం గడపడం.
- మీ శరీరం మరియు మనస్సుకి విశ్రాంతి కోసం సరియైన నిద్రపోండి.
- యోగా లేక ప్రాణాయమా వంటి సరళ శ్వాస వ్యాయామాలను చేయండి.
- పోగాకు ఆల్కహాల్ మరియు మాదక ద్రవ్యాలు వంటి హానికర వస్తువులను స్పష్టంగా తోసిపుచ్చడం (చిత్రం 3.2)




సమతుల్యంగల ఆహారాన్ని తీసుకోండి



భౌతికంగా ఉల్లసంగా వుండండి



పోగతాగడం లేక అల్కహాల్‌ను తీసుకాకుండా వుడండం



ఒత్తిడిని తగ్గించుకోవడం



సరిపడు సమయం నిద్రించడం

చిత్రం 3.2': ఆరోగ్యంగా వుండడం ఏవిదంగా?

NOT TO BE REPUBLISHED © KSTBS

3.2.2. పరిసరాలను శుభ్రంగా వుంచుకోండి.

కార్యాచరణం 3.3 : మనం ఇపుడు పోలిక చేసి చూద్దాం

- చిత్రం 3.3(a) మరియు 3.3(b) ను గమనించండి. మీరు ఏ ఆట మైదానాంలొ అడడానికి ఇష్టపడుతారు. ఎందుకు?
- మనలో అధిక సంఖ్యలో చిత్రం 3.3(a) లొ గల ఆట మైదానంలో అడడానికి ఇష్టపడుతారు. ఎందుకనగా అది శుభ్రంగా వుంది. ఉత్తమంగా నిర్వహించారు మరియు అకర్షణీయంగా కన్పిస్తున్నది. చిత్రం 3.3(b) లో గల ఆట మైదానం కాలుష్యం చెంది చెత్త చెదారంలో నిండివుంది. ఆనారోగ్యకరంగా వుంది. ఈగలు మరియు దోమలతో నిండివుంది. ఈ లాంటి ప్రదేశాలలో నివశించే ప్రజలు కూడా అనారోగ్యానికి గురి అవుతారు.
- ఉత్తమ అలవాట్లను పెంపొందించుకోవడం మరియు ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకోవడం మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం.
- చాలా పోగ లేక దూలి కల్గిన స్థలంలో శ్వాస క్రియ కష్టం అని మీ అనుభవానికి వచ్చిందా? అది ఎందుకనగా స్వచ్ఛమైన గాలి మరియు నీరు మన ఆరోగ్యానికి చాలా ముఖ్యం. నగరాలలో వాహనాలు మరియు పరిశ్రమలనుంచి విడుదలమ్యే వాయుకాలుష్యం దగ్గు లేక అస్తమా వంటి సమస్యలు కలుగుతాయి. గాలి స్వచ్ఛతను తెలుసుకోవడానికి వాయు గుణమట్ట సూచిక (AQI) మనకి సహాయ పడనుఈ స్వచ్ఛమైన వాతావరణం మన ఆరోగ్యం ఆహ్లాదకరంగా వుండడానికి సహాయపడును.
- అయితే ఆరోగ్యం శరీరానికి మాత్రమే కాదు మన భావనలు సంబంధాలు కూడా ముఖ్యమే మనం ఉత్తమ ఆహారాన్ని తీసుకోవడం. మంచి పరిసరాలలోనివశించడం ముఖ్యం.

చిత్రం 3.3 : రెండు విభిన్న ఆటమైదానాలు


© KTBS NOT TO BE REPUBLISHED

3.3 మనం అస్వస్థతకు లోనయ్యామని మనకి ఏ విధంగా తెలుస్తుంది

మనల్ని ఆరోగ్యవంతులుగా వుుచడానికి మన శరీరం సామాన్యంగా ఒక నిర్దిష్ఠరీతిలొ కార్యం నిర్వహిస్తుంది. మనం అస్వస్థతకిలోనైనాం అంటే మనలో ఏదో ఒకటి చేయవలసిన పని చెయలేక పోవడం అని అర్థం. నొప్పి, అయాసం లేక తల తిరగడం వంటి లక్షణాలు కన్పిస్తాయి, మరియు జ్వరం, దగ్గు, అధిక రక్తపుబత్తిడి వంట రోగ లక్షణాలు కన్పిస్తాయి, రోగ లక్షణాలు మనం అనుభవించె (నొప్పి) మరియు కోలవవచ్చును (మనకి జ్వరం వచినపుడు శరీర ఉష్ణోగ్రత పెరగడం) మన అస్వస్థానికి కారణమేమి అని అర్థంచేసుకోవడానికి వైద్యులకి ఈ లక్షణాలు సహాయపడును.

3.4 వ్యాధులు : కారణాలు మరియు రకాలు ఏవి?

వ్యాధులు దెహం లేదా మనస్సు సామాన్య పనిపై పరిణామం చూపే స్థితి అయినది. ఒకటి లేదా అధిక అవయవాలు లేదా అవయవ వ్యవస్థ సరిగా పని చేయడాని నిలిపేవేస్తే ఇది ఏర్పడును? కొన్ని వ్యాధులు భ్యాక్టీరియా, వైరస్‌లు, శీలింధ్రాలు, కీటకాలు లేదా ప్రోటోజోవా (ఏకకణజీవులు) మెదలైన సూక్ష్మ జివులనుంచి వస్తాయి. వ్యాధిని కలిగించే వాటిని వ్యాధి కారకాలు అని అంటారు. ఇతర వ్యాధులు పోషకాలు తక్కువ అయితే లెదా మరికొన్ని ఆనారోగ్య జీవనశైలి వలన కలుగుతాయి. కొన్ని వ్యాధులు తక్కువ వ్యవధిలో వుంటాయి మరికొన్ని దీర్ఘ కాలికంగా వుంటాయి. వీటిని నియంత్రిత చికిత్స అవసరం లేదా జాగ్రత్త అవసరం.



చిత్రం 3.4: వ్యాధులు వ్యాపించే సామాన్య రకాలు

© NCERT NOT TO BE REPUBLISHED

వ్యాధులు వ్యాపించే విధానాలపై వాటిని రెండు రకాలుగా వర్గీకరించవచ్చును. అవి ఏవి అనగా

సాంక్రమించని వ్యాధులు : క్యాన్సర్, మధుమేహం లేదా అస్తమా వంటి కొన్ని వ్యాధులు వ్యాధికారకాల నుంచి వ్యాపించవు మరియు ఒక వ్యక్తినుంచి మరొక వ్యక్తికి వ్యాపించవు. ఇవి సామాన్యంగా జీవనశైలి ఆహారపు అలవాట్లు మరియు పరిసరాలకి సంబంధించినవి.

సాంకమిక వ్యాధులు : వ్యాధికరకాల నుంచి వ్యాపించే వ్యాధులను సాంక్రమిక వ్యాధులు అని అంటారు. ఇవి ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి వ్యాపిస్తాయి. సాంక్రమిక వ్యాధులకి ఉదాహరణ జలుబు, జ్వరం, డెంగ్యూ, ఫ్లూ చికెన్ పాక్స్ (అమ్మ) మరియు కోవిడ్ – 19. ప్రస్తుత సంవత్సరాలలో, మధుమేహం, గుండె సంబంధిత వ్యాదులు మరియు క్యాన్సర్ వంటి సాంరకమికం చెందని (NCD) వ్యాధులు భారతదేశంలో అధికమవుతున్న సామాన్య వ్యాధులూ, అధికంగా సంస్కరించిన ఆహారాన్ని తీసుకోవడం, తక్కువ వ్యాయామం, చేయడం మరియు దీర్ఘమున్సు. మెదలైన ప్రజల జీవన శైలిలో మార్పులు వలన ఇది ఏర్పడును, ప్రస్తుతం భారతదేశంలో అధిక మరణాలు సాంక్రమికం కాని వ్యాధుల వలన సంభవిస్తున్నాయి. వ్యాధులు ఈ రెండు విధానాల మధ్యగల వ్యత్యాసాలను అర్థంచేసుకోవడం ద్వారా వ్యాధుల ఏ విధంగా వ్యాపిస్తాయి. మరియు వాటిని ఏ విధంగా అరి కట్టవచ్చును అనేదాని గురించి తెలుసుకోవడానికి మనకి సహాయపడును.

3.4.1 వ్యాధులు : కారణాలు మరియు రకాలు ఏవి?

అన్ని సాంక్రమిక వ్యాధులు వ్యాధికారకాలనుంచి వ్యాప్తి చెందుతాయి. మనం పీల్చే గాలిద్వారా లేక కలుషితమైన ఆహారం లేకనీరుని తాగడం వలన ఈ వ్యాధికారకాలు మన శరీరంలొకి ప్రవేశిస్తాయి. అయితే ఈ కారకాలు ఒకవ్యక్తి నుంచి మరొక వ్యక్తికి ఏ విధంగా వ్యాప్తి చెందుతాయి. వ్యాధిగ్రస్తుడు దగ్గినపుడు లేక చీదినపుడు గాలి ద్వారా లేదా హస్తలాఘవం ద్వారా వ్యాధి గ్రస్తుని వ్యక్తిగత వస్తువులును పంచుకోవడం ద్వారా వ్యాప్తి చెందుతాయి.

కొన్ని సాంక్రమిక వ్యాధులు కళుషితమైన తాగే నీరు ద్వారా లేక ఆహారం ద్వారా వ్యాప్తి చెందుతాయి. కొన్ని వ్యాధికారకాలు దోమలు మరియు ఈగలు. కీటకాల ద్వారా వ్యాపిస్తాయి. ఈకీట కాలను వాహకాలు అని అంటారు. (చిత్రం 3.4) వ్యాధులు ఏ విధంగా వ్యాపిస్తాయి అని అర్థం చేసుకోవడం ద్వారా మనని మరియు ఇతరులను రక్షించడానికి సరియైన క్రమాలను తీసుకొంటాము. ఈ సాంక్రమిక వ్యాధులు ఏ విధంగా వ్యాప్తి చెందుతాయి మరియు వాటిని ఏ విధంగా అరి కట్టవచ్చును కనుగోందాం.

NOT TO BE REPUBLISHED ©KSBS

కార్యాచరణం 3.4 : మనం ఇపుడు కనుగోందాం:

- సముదాయ అభియాన్ మరియు గ్రంథాలయాల సందర్శన సమయములో 8వ తరగతి విద్యార్థులు పట్టిక 3.1 లో గల కోన్ని సామాన్య సాంక్రమిక వ్యాధులను పట్టి చేశారు.
- పుస్తకాలు, నమ్మదగిన ఇంటర్‌నెట్ వెబ్‌సైట్‌లు ద్వారా లేక మీ విజ్ఞాన ఉపాధ్యాయున్ని అడగడం ద్వారా పట్టి చేసిన సమాచారాన్ని పరిశీలించి తప్పిపోయిన విషయాలను చేర్చండి.
- పట్టికను అధ్యయనం చేసి మరియు ప్రతి వ్యాధిని అరి కట్టడానికి సహాయ పడే సరళ దశల గురించి అలోచించండి.

పట్టిక 3.1 : మానవులపై ప్రభావం చూపే కోన్ని సాధారణ సాంక్రమిక వ్యాధులు

వ్యాదులు	వ్యాధికారకాలు	వ్యాప్తి విధానం	లక్షణాలు	ముందుజాగ్రతలు
సామాన్య జలుపు మరియు ఇన్‌ప్లూయాంజా 	వైరస్	శ్వాసనాళం	ముక్కు ముసుకు పోవడం మరియు కారడం, గోంతునోప్పి జ్వరం, దగ్గు కాళ్ళనోపులు	చేతులను శుభ్రంగా కడుగుకోవడం వ్యక్తిగత వస్తువులను ఇవ్వకూడదు. నీరు మరియు ముక్కుని మూసుకోవడం.
చికెన్ పాక్స్ (అమ్మ) 	వైరస్	శ్వాసనాళం, చర్మం	జ్వరం, చర్మంలో దద్దులు, గుళ్ళలు రావడం	రోగిని సంపూర్ణంగా ప్రత్యేక గదిలో ఉంచడ నీరు మరియు ముక్కును మూసుకోవడం డ్రాప్స్ వేసుకోవడం
దడార 	వైరస్	చర్మం శ్వాస నాళం	జ్వరం, గోంతునోప్పి, మరియు గోంతు, చెవులు చర్మం ఇతర బాగాల పై ఎరుపు దద్దలు.	రోగిని ప్రత్యేకంచె యడం, నీరు మరియు ముక్కును మూసూ కోవడం. ఉత్తమ శుభ్ర తనుకాపాడుకోవడం డ్రాప్స్ చేసుకోవడం

@KTBS NOT TO BE REPUBLISHED

క్షయ రోగం (TB) 	భ్యాక్టీరియా	శ్వాస నాళం	దగ్గు, జ్వరం అయాసం ఆకలి లేక పోవడం రాత్రి పూట చేయటలు పట్టడం	రోగితో వేరేవారికి సంపర్కం లేకుండా చేయడం, నీరు ముక్కు మూసుకో వడం వ్యక్తిగత పరిశూభ్రత డ్రాప్స్‌వేసుకోవడం.

కలుషితమైన నీరు మరియు ఆహారంద్వారా వ్యాపించే వ్యాధులు


వ్యాదులు	వ్యాధికారకాలు	వ్యాప్తి విధానం	లక్షణాలు	ముందుజాగ్రతలు
హెపటైటిస్ A 	వైరస్	కాలేయం	అయాసం, జ్వరం ఆకలి లేకపోవడం వాంతులు, కామాలా, పోట్టలో నోప్పి	వేడి చేసి చల్లార్చిన నీటిని తాగడం వ్యాక్సిన్‌ను వేసు కోవడం
కలరా 	బ్యాక్టీరియా	జీర్ణాశయం	అతిసారం మరియు నిర్జలీకరణం	వ్యక్తిగత పరిశుభ్రత ఉతికిన దుస్తులను వేసు కోవడం, ఉడికించిన ఆహారం, వేడి చేసిన నీరు వ్యాక్సిన్‌ను వేయించడం.
విషం శీతల జ్వరం (టైపాయిడ్) 	భ్యాక్టీరియా	జీర్ణాశయం	తలనోప్పి, కడుపునోప్పి, జ్వరం మరియు అతిసారం	వ్యక్తిగత పరిశుభ్రత ఉడికించిన ఆహారాన్ని తీసుకోవడం, వేడినీటిని తాగడం, వ్యాక్సిన్‌ను వేయించుకోవడం.
ఆస్కారి యాసిస్ 	పురుగులు	జీర్ణాశయం	మలంలోపురుగులు, ఆకలి లేకపోవడం పెరుగుదల నిలచిపోవడం అతిసారం, బరువు తగ్గడం, రక్తహీనత	వ్యక్తిగల పరిశుభ్రత ఉడికించిన ఆహారాన్ని తీసుకోవడం.

@KTBS NOT TO BE REPUBLISHED

కీటకాల ద్వారా వ్యాపించే వ్యాధులు

వ్యాదులు	వ్యాధికారకాలు	వ్యాప్తి విధానం	లక్షణాలు	ముందుజాగ్రతలు
మలేరియా 	ప్రోటోజోవా	చర్మంరక్తం	తీవ్రమైన జ్వరం, చెయటలు పడ్డడం తీవ్రచలి	దోమ తెరలను మరియు దోమలను నివారించే వాటిని ఉపయోగించడం, ఇంటిచుట్టు పక్కల శుభ్రంగా ఉంచుకోవడం, దోమల సంతానోత్పత్తిని నివారించడం.
డెంగ్యూ జ్వరం (ఎముకలు విరిచే జ్వరం) 	వైరస్	చర్మం రక్తం	జ్వరం తలనొప్పి కండరాలు కీళ్ళనోపులు వాంతులు	దోమ తెరలను మరియు దోమలను నివారించే వాటిని ఉపయోగించడం, ఇంటిచుట్టు పక్కల శుభ్రంగా ఉమచుకోవడం, దోమల సంతానోత్పత్తిని నివారించడం.

పట్టిక 3.1 ను అధ్యాయనం చేయడం ద్వారా. సాంక్రమిక వ్యాధులు ఏ విధంగా వ్యాపిస్తాయి. మరియు వాటిని ఏ విధంగా అరికట్టవచ్చును అని మనం అర్థం చేసుకొన్నాము. కొన్ని సరళమైన ప్రముఖ ముందు జాగ్రత్తలను ఈ కింద ఇవ్వడం జరిగింది.



- ప్రతి దినం మూలభూత కర్యాలను అభ్యాసం చేయడం.
- రోగ కారకాలను నివారించే సబ్బు మరియు నీటితా చేతులను కడగడం.
- దగ్గినపుడు లేక తుమ్మినపుడు నోరు మరియు మూతిని మూసుకోవడం.
- జన సాంద్రత గల ప్రదేశాలలో మాస్క్‌ను ధరించడం.
- టవల్ మరియు వ్యక్తిగత వస్తువులను పంచుకోవడానని నిషేదించడం.
- మన ఇంటిని, ఆహారం మరియు నీరుని శుభ్రంగా వుంచుకోవడం.
- అనారోగ్యం కలిగితే ఇంటిలోనే వుండడం మరియు విశ్రాంతి తీసుకోవడం, శరీరం కోలుకోవడానికి సహాయ పడును మరియు వ్యాధులు మరోకరికి సోక కుండా కాపాడను.

కొన్ని సాంక్రమిక వ్యాధులు మన శరీరంలో ప్రత్యేకంగా జీర్ణవ్యవస్థలో నివాసం వుంటాయి. అవి పోషకాంశాలను సంగ్రస్తూ పరాన్న జీవులుగా వుంటాయి. ఒక జీవి దేహంలొ పల లేక బయట నివశించే జీవులను

@KTBS NOT TO BE REPUBLISHED


పరాన్న జీవులు అంటారు. ఈ పురుగులు సామాన్యంగా కలుషితమైన ఆహారం, నీరు మట్టి లేక వ్యాధి గ్రస్తుల నుంచి లేక జంతువుల సంపర్కం నుంచి వ్యాపిస్తాయి.

3.4.2. సాంక్రమికం కాని వ్యాధులు ఏ విధంగా వస్తాయి?

క్యాన్సర్ మధుమేహం మరియు అస్తమా వంటి సాంక్రమికం కాని వ్యాధులు జీవనశైలి ఆహారం మరియు పరిసరాలకి సంబందించినవి. అవి మీరు నేర్చుకోన్నారు. భారతదేశములొ మరణాలకి ఈ వ్యాధులే ప్రదానకారణం, ఆహారంలొ నిర్దిష్ట పోషకాంశాలలోపం వలన వచ్చే స్కర్వీ, రక్తహీనత మరియు గవదబిళ్ళలు వ్యాదుల గురించి మీరు 6వ తరగతిలొ నేర్చుకోన్నారు. వీటిని న్యూన్యతా వ్యాధులు అని అంటారు. ఇవి సాంక్రమిక వ్యాధులు కావు.

వ్యాధులు ఎల్లప్పుడూ సాంక్రమికంగా వ్యాపిస్తాయా?

క్యాన్సర్, మధుమేహం మరియు అస్తమా వంటి వ్యాధులు సామాన్యమగా దీర్ఘకాలంగా (3 నెలల కంటే ఎక్కువగా) ముందుకు సాగవచ్చు, మరియు వాటిని **దీర్ఘకాలిక** వ్యాధులు అని అంటారు.



మధుమేహం సాధారణ వ్యాధి అయినది ఇది పెద్దవారు మరియు పిల్లలలో అధికంగా కన్పిస్తుంది. వాస్తవంగా భారతదేశం ప్రపమచంలోనే ఎక్కువ మధుమేహ రోగులను కల్గివుంది. హార్మోన్‌ల అసమతుల్యత. ఆనారోగ్య ఆహారపద్ధతులు శారీరక వ్యాయమం లేక పోవడం. అధిక బరువు, మొదలైన కారణాలవలన ఇది ఎక్కువుగా వస్తుంది.

మనం ఇప్పుడు సాంక్రమికం కాని వ్యాధులకి కారణాలు మరియు వాటిని నివారించే విధానాల గురించి తెలుసుకొందాం.

© KTBS NOT TO BE REPUBLISHED

కార్యచరణం 3.5 : మనం ఇప్పుడు సమీక్ష చేద్దాం:

- మీ నిరాలలో జీవనశైలికి సంబంధించిన మూడు సామాన్య రోగాలను గుర్తించండి.
- ఈ రోగాలను అరికట్టడానికి సహాయ పడే ఆరోగ్య గురించి మార్చిన జీవనశైలి గురించి తెలియజేసే వైద్యులు ఆరోగ్య కార్యకర్తలుతో మాట్లాడండి.
- ఆరోగ్యానికి సంబంధించిన నమ్మదగిన ఇంటర్‌నెట్, పుస్తకాలు, ఉపాధ్యాయులు మరియు వైధ్యులుతో సహా సంప్రదించండి.

- పట్టిక 3.2 ని భర్తీచేసి మరియు జీవనశైలికి సంబంధించిన రోగాల గురించి ఇంకా తెలుసుకోండి.

పట్టిక 3.2 : సాంక్రమికం కాని రోగాలు

- మీరు ఊహించినన్ని రకాల పెట్టెలను పేర్చడానికి ప్రయత్నించండి.

@KTBS NOT TO BE REPUBLISHED



చిత్రం 5.1 ఒక పెట్టెను వివిధ మార్గాలలో కదిలించాలి. a) నెట్టడం b) లాగడం c) ఎత్తడం (పైకిలాగడం) మరియు మోసుకెళ్ళడం.

మీరు పెట్టెను చిత్రం 5.1 లో చూపిన విధంగా కాకుండా మరేదైనా విధంగా తరలించగలరా? పెట్టను తరలించడానికి మీరు ఉపయోగించిన అన్ని మార్గాలలో మీరు పెట్టెను తోయడం లేదా లాగడం ఉపయోగించాల్సి వచ్చింది. సాధారణంగా ఒక వస్తువుపై ప్రయోగించే లాగడం లేదా తోయడాన్ని విజ్ఞానంలో **'బలం'** అని అంటారు.

5.2 ఒక బలం ఆది ప్రయోగించబడిన వస్తువులపై ఏమి చేయగలదు?

మన దైనందిన జీవితంలో మనం ఎప్పుడూ తరచుగా మనకు తెలియకుండానే తోయడం లేదా లాగడం అనుభవిస్తాము. ఈ అనుభవాలలో కొన్నింటిని గుర్తు చేసుకొని వాటిని విశ్లేషిద్దాం.

కార్యాచరణం 5.2 : మనం ఇపుడు అన్వేషిద్దాం

- బలాన్ని (తోయడం లేదా లాగడం) ప్రయోగించే పరిస్థితులను ఆలోచించండి. వాటిని పట్టిక 5.1లో పట్టీ చేయండి.
- ప్రతి పరిస్థితిని విశ్లేషించి ఆ బలం ప్రభావాన్ని పట్టిక 5.1 లో రాయండి. కొన్ని పరిస్థితులు మరియు వాటి ప్రభావాలు ఇక్కడ పట్టీ చేయబడ్డాయి.


© NCERT NOT TO BE REPUBLISHED

పట్టిక 5.1 వివిధ చర్యలు మరియు వాటి పరిమాణాలు

క్ర. సం.	చర్య	లాగడం / తోయడం	పరిమాణాలు
1.	మీస్నేహితుడు పట్టుకొని కదులు తున్న సైకిల్‌ను వెనుక నుండి లాగడం / ఆపడం		సైకిల్ వేగాన్ని ఆపండి లేదా తగ్గించండి.
2.	కదిలే బంతిని బ్యాట్‌తో కొట్టడం		కదిలే బంతి దిశను మార్చడం
3.	గాలితో నింపిన బలూన్‌ను నొక్కడం		బెలూన్ ఆకృతిలో మార్పు
	.....	.....	.....

ఈ ఉదాహరణల నుండి మీరు ఏ నిర్ధారణకు వచ్చారు? ఒక బలం కదిలే వస్తువులను ఆపగలదా ?అది వేగాన్ని లేదా కదలిక దిశను మార్చగలదా? లేదా వస్తువు ఆకారాన్ని మార్చగలదా?

© KRTBS NOT TO BE REPUBLISHED



చిత్రం 5.2: వస్తువు పైన బలాన్ని ప్రయోగించడం.

నిత్యజీవితంలో, మనం అనేక సందర్భాలలో బలాన్ని ప్రయోగిస్తాము. ఉదాహరణకు డ్రాయర్ తెరవడం, రబ్బర్ బ్యాండ్ సాగదీయడం, ఫీల్డర్ బంతిని ఆపడం, ఫుట్బాల్ ను తన్నడం, కదులుతున్న సైకిల్ కు బ్రేకులు వేయడం, చపాతీని తిప్పడం లేదా ఆటో రిక్షా స్టీరింగ్ హ్యాండిల్ ని తిప్పడం. బలాన్ని ప్రయోగించడం వల్ల వస్తువులపై ఎలాంటి ప్రభావం ఉంటుంది?

ఒక వస్తువు పై ప్రయోగించే బలం ఇలా ఉండవచ్చు

- ఒక వస్తువును నిశ్చల స్థితి నుండి కదిలేలా చేయడం.

- ఒక వస్తువు కదులుతున్న వేగాన్ని మార్చడం.
- ఒక వస్తువు యొక్క కదలిక దిశను మార్చడం
- ఒక వస్తువు ఆకారంలో మార్పు తీసుకురావడం.
- ఈ ప్రభావాలలో కొన్ని లేదా అన్నింటిని కలిగించడం.



దీని అర్థం వేగం లేదా దిశలో మార్పు లేదా ఆకారంలో మార్పు వచ్చినప్పుడల్లా వస్తువుపై ఒక శక్తి పని చేస్తుందా?

అవును, వీటలో ఏదీ శక్తి, చర్య లేకుండా జరుగదు



ఒక అడుగు ముందుకు వేద్దాం

ఒక వస్తువు నిశ్చల స్థితిలో ఉందని అనుకుందాం. అంటే ఆ వస్తువుపై ఏ శక్తి పనిచేయడం లేదా? అంటే ఆ వస్తువు పై పని చేసే శక్తులు ఒకదానికొకటి సమతుల్యం చేస్తున్నాయని అర్థం. మీరు ఉన్నత తరగతులలో సమతుల్య శక్తులు గురించి నేర్చుకుంటారు.



@KTBS NOT TO BE REPUBLISHED

5.3 బలాలు రెండు లేదా అంతకంటే ఎక్కువ వస్తువుల మధ్య పరస్పర చర్య జరుగుతుందా?

మీరు ఒక టేబుల్ నెట్టినప్పుడు, మీ చేయి ఒక వస్తువు, మరొక వస్తువు టేబుల్ పై బలాన్ని ప్రయోగిస్తుంది. ఇక్కడ మీ చేయి మరియు టేబుల్ ఒకదానితో ఒకటి సంఘర్షణ చెందుతున్న రెండు వస్తువులు అని అంటాం.

పట్టిక 5.1 లో పట్టీ చేయబడిన అన్ని చర్యలను ఆలోచించండి ప్రతి చర్యలో ఎన్ని వస్తువులు పాల్గొంటాయి.రెండు వస్తువులు ఏదో ఒక విధంగా సంఘర్షణ చెందుతున్నప్పుడు మాత్రమే శక్తులు ఏర్పడతాయని మీరు గమనించారా? ఈ ఉదాహరణల నుండి ఒక శక్తి అమలులోకి రావాలంటే కనీసం రెండు వస్తువులు సంఘర్షణ చెందాలని మనం ఊహించవచ్చు.

బలం అనేది ఒక వస్తువు నెట్టడం లేదా లాగడం ఫలితంగా, ఒక వస్తువు మరొక వస్తువుతో సంఘర్షణ చెందుతుంది. బలానికి అంతర్జాతీయ ప్రమాణం SI యూనిట్ న్యూటన్ (N అని రాయబడింది) మరియు దాని చిహ్నం **N.**

ఒక అడుగు ముందుకు



మీరు మీ చేతితో టేబుల్ను నెట్టినప్పుడు, మీ చేతిపై కూడా ఒక శక్తి ఉన్నట్లు మీకు అనిపించిందా? మీరు నెట్టడం ఆపివేసిన క్షణం నుండి, మీ చేతిపై ఉన్న శక్తి అదృశ్యమైంది. రెండు వస్తువులు సంఘర్షణకు చెందినప్పుడల్లా, ప్రతి వస్తువు మరొకదాని నుండి శక్తిని అనుభవిస్తుంది. పరస్పర చర్య ఆగిపోయిన వెంటనే, రెండు వస్తువులు ఇకపై ఆ శక్తిని అనుభవించవు.

5.4 వివిధ రకాల శక్తులు ఏవి?

5.4.1 సంపర్క శక్తి


చాలా సందర్భాలలో ఒక వస్తువుపై బలాన్ని ప్రయోగించడానికి, మన శరీరం మరియు వస్తువు మధ్య భౌతిక సంబంధం అవసరమని, మనం కనుగొన్నాము. ఈ సంబంధం మన చేతులు లేదా ఇతర శరీర భాగాలను ఉపయోగించడం, వంటి ప్రత్యక్ష సంబంధం కర్ర లేదా తాడును ఉపయోగించడం, వంటి పరోక్ష సంబంధంగా ఉండవచ్చు. వస్తువుల మధ్య భౌతిక సంబంధము ఉన్నప్పుడు మాత్రమే పనిచేసే ఈ రకమైన శక్తులను సంపర్క శక్తులు లేదా స్పర్శ శక్తి అంటారు.

©KTBS NOT TO BE REPUBLISHED

కండరాల శక్తి

స్పర్శ శక్తికి ఒక ఉదాహరణ కండరాల శక్తి. మనం నడవడం, పరిగెత్తడం, ఎత్తడం, నెట్టడం దూకడం లేదా సాగదీయడం వంటి ఏదైనా శారీరక శ్రమ చేసినప్పుడు ఆ శక్తి మన శరీరంలోని కండరాల మధ్య చర్య వల్ల కలుగుతుంది. కండరాల చర్య వల్ల కలిగే శక్తిని కండర శక్తి అంటారు.ఏదైనా పని చేసినప్పుడు కండరాలు సంకోచించడం లేదా వ్యాకోచించడం వల్ల కండర శక్తి ఏర్పడుతుంది.

జంతువులు పక్షులు, చేపలు మరియు కీటకాలు కదలడానికి మరియు మనుగడ కోసం కండరాల శక్తులను ఉపయోగిస్తాయి.



చిత్రం 5.3: జీవులచే కండరబలాన్ని ఉపయోగించడం

మానవులు కొన్ని జంతువుల, కండర శక్తిని ఉపయోగించి, చాలా కాలం పాటు అనేక పనులు చేసేవారు.



చిత్రం 5.4 మానవ పనులకు సహాయం చేయడానికి జంతువుల కండర బలాన్ని ఉపయోగించడం.

© KTBS NOT TO BE REPUBLISHED


ఎప్పుడైనా విన్నారా.....

మన శరీరంలోని అనేక విధాలలో కండరాల శక్తి కూడా ప్రముఖమైన పాత్ర పోషిస్తుంది. ఈ శక్తి మనం ఆహారాన్ని నమలడానికి మరియు జీర్ణ క్రియ ప్రక్రియలో, జీర్ణ వ్యవస్థ నాళం లోకి నెట్టడానికి సహాయపడుతుంది. మన గుండె కండరాల వ్యాకోచం మరియు సంకోచం, మన శరీరంలో రక్తప్రసరణకు వీలు కల్పిస్తుంది. ఇది మనుగడకు అవసరమైన ప్రక్రియ.



ఘర్షణ

చదునుగా ఉన్న నేలపై దొర్లుతున్న బంతి కొంత సమయం తర్వాత దానంతట అదే ఆగిపోతుంది. మనం చదునైన రోడ్డుపై సైకిల్ తొక్కడం ఆపిస్తే అది నెమ్మదిగా వేగం తగ్గి మరియు ఆగిపోతుంది. రోడ్డు గట్టిగా ఉంటే అది మృదువైన రోడ్డుపై కంటే త్వరగా ఆగిపోతుంది. మీరు ఇలాంటి అనుభవాలను చాలా చూసి ఉంటారు.



అటువంటి పరిస్థితుల్లో వస్తువుల వేగం లో మార్పుకు కారణం ఏమిటి? ఒక వస్తువు వేగాన్ని మార్చడానికి ఒక శక్తి అవసరమని మనం ఇంతకుముందే తెలుసుకున్నాం. అయితే ఈ పరిస్థితులన్నింటిలోనూ వస్తువులపై ఎటువంటి శక్తి పనిచేయడం లేదు, అయినప్పటికీ వాటి వేగం క్రమంగా తగ్గుతుంది మరియు కొంత సమయం తర్వాత అవి ఆగిపోతాయి. వాటిపై నిజంగా ఏదో ఒక శక్తి పని చేసే అవకాశం ఉందా? అది ఏది ?

కార్యాచరణం 5.3 మనం ఇప్పుడు పరిశీలిద్దాం

సమతల మైన అడుగు ఉన్న ఒక వస్తువును (ఖాళీ లంచ్ బాక్స్ / జామితీయ పెట్టి / నోటు పుస్తకం వంటివి) తీసుకొని టేబుల్ మీద ఉంచండి.

దానిని సున్నితంగా తోసి గమనించండి, కొంత దూరం ప్రయాణించిన తర్వాత అది ఆగిపోతుందా? దానిపై పని చేసే ఏదైనా శక్తి దాన్ని నిశ్చల స్థితికి తీసుకు వస్తుందా ?



చిత్రం 5.5: ఘర్షణ రెండు ఉపరితలాల మధ్య పని చేస్తుంది మరియు వస్తువు యొక్క కదలికను వ్యతిరేకిస్తుంది


ఇప్పుడు వస్తువును వ్యతిరేక దిశలో నెట్టడం ద్వారా పునరావృతం చేయండి. కొంత దూరం ప్రయాణించిన తర్వాత అది మళ్లీ ఆగిపోతుందా?

వస్తువు తీసేటప్పుడు కొంత దూరం జరిగిన తర్వాత ఆగిపోతుంది జారే వస్తువు యొక్క ఉపరితలాలు మరియు స్పర్శలో ఉన్న టేబుల్ లేదా నేల మధ్య పని చేసే శక్తి, దీనికి కారణం అయి ఉండాలి. ఈ శక్తి వస్తువు పై దాని కదలిక దిశకు వ్యతిరేక దిశలో పనిచేస్తూ ఉండాలి. ఈ శక్తి వస్తువును ఆపుతుంది.

@KVBS NOT TO BE REPUBLISHED

ఒక వస్తువు మరొక ఉపరితలంపై కదులుతున్నప్పుడు లేదా కదలడానికి ప్రయత్నించినప్పుడు, అమలులోకి వచ్చే బలాన్ని ఘర్షణ శక్తి లేదా సరళ ఘర్షణ అని అంటారు. ఘర్షణ ఎల్లప్పుడూ వస్తువు కదులుతున్న లేదా కదలడానికి ప్రయత్నిస్తున్న దిశకు వ్యతిరేక దిశలో పనిచేస్తుంది. ఘర్షణ శక్తి అనేది సంపర్క శక్తి, ఎందుకంటే ఇవి రెండు ఉపరితలాల సంపర్కంలో ఉండటం వల్ల ఏర్పడుతుంది.

రెండు ఉపరితలాల మధ్య ఉన్న అసమానతల కారణంగా ఘర్షణ ఏర్పడుతుంది. నునుపుగా కనిపించే ఉపరితలాలు కూడా పెద్ద సంఖ్యలో స్వల్ప అసమానతలను కలిగి ఉంటాయి. (చిత్రం 5.6) సంపర్కంలో ఉంచినప్పుడు, రెండు ఉపరితలాల అసమానతలను ఒకదానికొకటి బిగించి ఉంటాయి. మరియు ఒక ఉపరితలాన్ని మరొక దానిపై కదిలించే, ఏ ప్రత్యామ్నాయం నికైనా ఆటంకం కలిగిస్తాయి.



చిత్రం 5.6: ఘర్షణ రెండు ఉపరితలాల మధ్య అసమానతల కారణంగా

@KTBS NOT TO BE REPUBLISHED

కార్యాచరణం 5.4 మనం అన్వేషిద్దాం

- కార్యాచరణం 5.3ను మరల ప్రయత్నించండి. కానీ ఈసారి ఒకే వస్తువును, గాజు, గుడ్డ, కర్ర, సెరామిక్ టెల్స్ మరియు ఇసుక వంటి వివిధ ఉపరితలాలపై ఉంచండి.
- కార్యాచరణం 5.3లో ఉన్నంత దూరం ప్రయాణించిన తర్వాత వస్తువు ఆగుతుందా?
- వస్తువు అన్ని ఉపరితలాల పై ఒకే దూరంలో ఆగుతుందా?

వేరువేరు ఉపరితలాల కోసం వేర్వేరు దూరాలను కలిగిన తర్వాత ఆగిపోతుంది. కాబట్టి ఘర్షణ శక్తి స్పర్శలో ఉన్న ఉపరితలాల స్వభావం పై ఆధారపడి ఉంటుందని, మనం చెప్పవచ్చు. కఠినమైన ఉపరితలాలపై ఘర్షణ ఎక్కువ ఉంటుంది.

ఒక అడుగు ముందుకు



వస్తువులు ఘన ఉపరితలాలపై కదులుతున్నప్పుడు మాత్రమే, బలం లేదా ఘర్షణ పనిచేస్తుందా? ద్రవాలు మరియు వాయువులు ద్వారా కదిలే వస్తువుల సంగతి ఏమిటి? గాలి, నీరు మరియు ఇతర ద్రవాల్లో వాటి ద్వారా కదిలే వస్తువులపై కూడా ఘర్షణ శక్తిని కలిగిస్తాయి. అందువల్ల విమానాలు, ఓడలు, పడవలు లేదా హై స్పీడ్ రెలు వంటి వస్తువులు వాటి చుట్టూ ఉన్న గాలి లేదా నీటి కారణంగా ఘర్షణ శక్తిని తగ్గించడానికి నిర్దిష్ట ఆకారాలతో రూపొందించబడ్డాయి.



ఒక వస్తువు మరొక వస్తువుపై బలాన్ని ప్రయోగించేటప్పుడు దానితో ఎల్లప్పుడూ సంపర్కంలో ఉండటం అవసరమా?

@KTBS NOT TO BE REPUBLISHED

5.4.2 సంపర్కంలో లేని బలాలు

వస్తువులు స్పర్శలో లేకపోయినా కూడా వాటి ప్రభావాన్ని అనుభవించగల శక్తులు ఉన్నాయి. ఈ శక్తులను స్పర్శరహిత శక్తులు అంటారు. వీటి గురించి మరికొంత తెలుసుకోవడానికి ప్రయత్నం చేద్దాం.

అయస్కాంత శక్తి

6వ తరగతిలోని కుతూహలంలో, అయస్కాంతాలను అన్వేషించడం అనే అధ్యాయంలో. అయస్కాంతాల గురించి నేర్చుకున్నట్లు మీకు గుర్తుందా? అయస్కాంత పదార్థాలతో తయారు చేయబడిన వస్తువులను అయస్కాంతం ఆకర్షిస్తుందని మనం నేర్చుకున్నాం. రెండు అయస్కాంతాలను ఒకదానికొకటి దగ్గరగా తీసుకు వచ్చినప్పుడు ధ్రువాలు(ఉత్తర – ఉత్తర, దక్షిణం – దక్షిణం) ఒకదానికొకటి తిప్పి కొట్టినట్లుగా ధ్రువాల మాదిరిగా కాకుండా, ఉత్తర దక్షిణం ఒకదానికొకటి ఆకర్షిస్తాయి. ఈ పుస్తకంలో మునుపటి అధ్యాయంలో అయస్కాంతాల వలె ప్రవర్తించే విద్యుత్

అయస్కాంతాల గురించి కూడా మనం నేర్చుకున్నాము. వస్తువుల మధ్య ఆకర్షణ మరియు వికర్షణ కూడా ఒక రకమైన నెట్టడం లేదా లాగడం. అంటే ఒక శక్తి, ఒక అయస్కాంతం దానితో శక్తిని ప్రయోగించబడగలదని స్పర్శ లేకుండా మరొక అయస్కాంతం లేదా అయస్కాంత పదార్థం ఉందని గుర్తుంచుకున్నారా.

కార్యాచరణం 5.5 మనం పరీక్షించుకుందాం

- రెండు రింగ్ అస్కాంతాలు మరియు ఒక చెక్క తీసుకోండి.
- చెక్క బల్ల మీద కర్రను నిలువుగా పట్టుకొని, ఒక రింగ్ అస్కాంతాన్ని కర్రకు దూర్చండి, చిత్రం 5.7
- ఇప్పుడు రెండవ వలయం అయస్కాంతాన్ని దానిపై చిత్రంలో చూపిన విధంగా రెండు అయస్కాంతాల సారూప్య ధ్రువాలు ఒకదానికొకటి ఎదురుగా ఉంటాయి. రెండవ అయస్కాంతం మొదటి అయస్కాంతం పైన తేలుతూనే ఉంటుందా?
- రెండవ అయస్కాంతాన్ని సున్నితంగా కిందికి నెట్టడానికి ప్రయత్నించండి. దానిపై మీకు బలం అనిపిస్తుందా?
- ఇప్పుడు రెండు అయస్కాంతాల ధ్రువాలను తిప్పి కొట్టండి, రెండవ అయస్కాంతం ఇంకా తేలుతూనే ఉందా?



చిత్రం 5.7 రెండు రింగు. అయస్కాంతాల మధ్య బలాలు

@KTBS NOT TO BE REPUBLISHED


ఒక అయస్కాంతం దానితో సంబంధం లేకుండానే మరొక అయస్కాంతం పై బలాన్ని ప్రయోగించగలదని మనం కనుగొన్నాము.

ఒక అయస్కాంతం, మరొక అయస్కాంతం లేదా అయస్కాంత పదార్థాలపై ప్రయోగించే బలాన్ని అయస్కాంత బలం అంటారు. ఒక అయస్కాంత, అయస్కాంతం స్పర్శలో లేకుండా దూరం నుండి బలాన్ని ప్రయోగించగలదు. కాబట్టి దానిని స్పర్శరహిత బలం అంటారు. దూరం నుండి పనిచేసే ఇలాంటి శక్తులు ఇంకెన్నో ఉన్నాయా?

విద్యుత్ స్థితిస్థాపక బలాలు

కార్యాచరణం 5.6 ప్రయోగం చేద్దాం

- ఒక ప్లాస్టిక్ స్కేలు లేదా ప్లాస్టిక్ స్ట్రా ఒక పాలిథిన్ ముక్క మరియు ఒక చిన్న కాగితం ముక్కలను తీసుకోండి
- ప్లాస్టిక్ స్కేలు లేదా స్ట్రాను పాలిథిన్ తో బాగా రుద్దండి.
- బాగా రుద్దిన మీ చేతితో లేదా ఏదైనా లోహం వస్తువుతో తాకవద్దు.
- ఇప్పుడు దానిని టేబుల్ మీద ఉంచి, చిన్న కాగితపు ముక్కల దగ్గరకు తీసుకురండి. కాగితపు ముక్కలను తాకకుండా జాగ్రత్త వహించండి. (చిత్రం 5.8) మీరు ఆశ్చర్యకరమైన దాన్ని గమనించారా?



చిత్రం 5.8 చిన్న కాగితపు ముక్కలను ఆకర్షించే చార్జ్ అయిన ప్లాస్టిక్ స్కేలు

కాగితపు ముక్కలు ప్లాస్టిక్ స్కేలు లేదా స్ట్రా వెపుకు లాగబడి కాగితపు ముక్కల దగ్గరకు తీసుకెళ్లినప్పుడు, దానికి అంటుకుంటాయా? ఇలా ఎందుకు జరుగుతుంది.


కొన్ని పదార్థాలతో తయారుచేసిన రెండు వస్తువులను రుద్దినప్పుడు వాటి ఉపరితలాలపై విద్యుత్ చార్జ్ పేరుకు పోతాయి. ఈ చార్జీల వాటంత అవే కదలవు. కాబట్టి వాటిని స్థితిస్థాపక చార్జీలు అంటారు. స్థితి స్థాపక చార్జీలను పొందే వస్తువును చార్జి వస్తువు అంటారు. ఛార్జ్ వస్తువు ఆకర్షిస్తుంది, అంటే చిన్న కాగితపు ముక్కలు వంటి కొన్ని పదార్థాలతో తయారు చేయబడిన ఛార్జ్ కాని వస్తువులపై బలాన్ని ప్రయోగిస్తుంది. వస్తువులు సంపర్కంలో లేనప్పుడు కూడా ఈ శక్తి అమలులోకి వస్తుంది. వివిధ పదార్థాలతో తయారుచేసిన వస్తువులతో మరొక కార్యాచరణం చేద్దాం.

కార్యాచరణం 5.7 ప్రయోగం చేద్దాం


- రెండు బెలూన్లు, ఒక పొడవాటి దారం మరియు ఒక ఉన్ని వస్త్రం తీసుకోండి.
- రెండు బెలూన్లను గాలితో నింపి, వాటిని ఒకదానికొకటి తాకకుండా వేలాడదీయండి. చిత్రం 5.9*(a)* లో చూపిన విధంగా.

© KTBS NOT TO BE REPUBLISHED

- ఉన్ని వస్త్రంతో రెండు బెలూన్లను రుద్ది వదిలేయండి. రుద్దిన బెలూన్లను, మీ పళ్ళతో తాకకుండా జాగ్రత్త వహించండి. మీరు ఏమి గమనించారు? మేము బెలూన్లు ఒకదానికొకటి దూరంగా కదులుతున్నట్లు గమనించాము. (చిత్రం 5.9*(b)*)



(a)




(b)

చిత్రం 5.9: a) రెండు చార్జ్ కాని బలూన్‌లు b) రెండు చార్జ్ అయిన బలూన్‌లు ఒకదానితో ఒకట వికర్షిం చేవి

- ఇప్పుడు బెలూన్లను రుద్దడానికి ఉపయోగించే ఉన్ని వస్త్రాన్ని రుద్దిన బెలూన్లలో ఒకదానికి దగ్గరకు తీసుకురండి. ఏమి జరుగుతుంది? అవి ఒకదానికొకటి ఆకర్షిస్తున్నట్లుగా, ఒక దానికి ఒకటి తాకుతూ కదులుతాయి. ఈ పరిశీలనల నుండి మనం ఏమి ఊహిస్తాం.

ఒకే విధంగా చార్జ్ చేయబడిన రెండు బెలూన్లు ఒకదానికొకటి తిప్పి కొట్టాయని, మేము కనుగొన్నాము. అయితే చార్జి చేయబడిన బెలూన్లు మరియు ఉన్ని వస్త్రం, బెలూన్లను రుద్దినని ఒకదానికొకటి ఆకర్షిస్తాయి. ఇది బెలూన్లలోని చార్జ్ ఉన్న వస్త్రంపై ఉన్న చార్జ్ కంటే భిన్నంగా ఉందని సూచిస్తుందా?



@KTBS NOT TO BE REPUBLISHED

బెలూన్లు ఒకే విధంగా చార్జి చేయబడ్డాయి, కాబట్టి అవి ఒకే విధమైన చార్జీలను పొందాయని మనం చెప్పవచ్చు. ఒకే విధంగా చార్జి చేయబడిన బెలూన్లు ఒకదానికొకటి తిప్పి కొట్టాయి. కాబట్టి ఇలాంటి చార్జీలు ఒకదానికొకటి తిప్పి కొట్టడాన్ని మనం ఊహించవచ్చు. రుద్దే వస్తువును మరియు రుద్దిన వస్తువును, రెండు చార్జ్ అవుతాయి. కానీ అవి వ్యతిరేక రకమైన చార్జులను పొందుతాయి. వాటి ఆకర్షణ వ్యతిరేకమైన చార్జులను ఒకదానికొకటి ఆకర్షిస్తుందని చూపిస్తుంది. రెండు రకాల స్థితిస్థాపక చార్జీలను ధనాత్మక మరియు ఋణాత్మక అని అంటారు. ఒక ఛార్జ్ చేయబడిన వస్తువు మరొక చార్జ్ చేయబడిన వస్తువుపై లేదా ఆచార్జ్ వస్తువుపై ప్రయోగించే బలాన్ని ఎలెక్ట్రోస్టాటిక్ ఫోర్స్ ఇది నాన్ కాంటాక్ట్ ఫోర్స్.

ఒక అడుగు ముందుకు

చార్జి కదిలినప్పుడు అవి విద్యుత్ వలయంలో విద్యుత్ ప్రవాహాన్ని ఏర్పరుస్తాయి. దీపాన్ని ప్రకాశింపజేసే లేదా తాపన ప్రభావాన్ని లేదా అయస్కాంత ప్రభావాన్ని ఉత్పత్తి చేసే విద్యుత్తు ఇది.




గురుత్వాకర్షణ బలం

కార్యాచరణం 5.8 మనం గమనిద్దాం.

- ఒక బంతిని తీసుకొని నిలువుగా పైకి విసిరేయండి. అది క్రిందకి వస్తుందా?
- ఇప్పుడు మళ్లీ విసిరేయండి. కానీ ఈసారి ఇంకా గట్టిగా అది నేలపై పడుతుందా మీ చుట్టూ ఉన్న వివిధ వస్తువుల గురించి ఆలోచించండి. అక్కడ ఏదైనా వస్తువు. ఏ దిశలోనైనా పైకి విసిరి వేయబడి చివరకు పడిపోతుంది లేదా తిరిగి నేలపైకి వస్తుంది.




చిత్రం 5:10: భూమి వెపు పడే కొన్ని వస్తువులు




© KTBS NOT TO BE REPUBLISHED

అన్ని వస్తువులు భూమి వెపు పడటం వలన భూమి వాటిని ఆకర్షిస్తుంది. లాగుతుంది. భూమి వస్తువులను తన వెపుకు ఆకర్షించే శక్తిని గురుత్వాకర్షణ శక్తి అంటారు. భూమి ప్రయోగించే, శక్తిని గురుత్వాకర్షణ శక్తి అని కూడా అంటారు.



చిత్రం 5.11 (a) ఎత్తునుండి వస్తువును పడవేయడం
(b) ఒక వస్తువును పైకి విసరడం



గురుత్వాకర్షణ శక్తి అది ఆకర్షించే వస్తువులతో సంబంధం లేకుండా పనిచేస్తుంది. కాబట్టి అది ఒక నాన్ కాంటాక్ట్ ఫోర్స్ గురుత్వాకర్షణ శక్తి ఎల్లప్పుడూ ఆకర్షణీయమెన శక్తి. అయస్కాంత శక్తి లేదా ఎలక్ట్రానిక్ శక్తి వల్లే కాకుండా ఇది ఆకర్షణీయంగా లేదా వికర్షంగా ఉంటుంది. ఒక వస్తువు ఎత్తు నుండి పడవేసినప్పుడు అది నేలను తాకే ముందు నేరుగా నిలువు మార్గాన్ని కిందికి, తీసుకుంటుందని మీరు గమనించి ఉండవచ్చు. (చిత్రం 5.11a) ఒక వస్తువు నిలువుగా పైకి విసిరినప్పుడు ఆ వస్తువు నేరుగా పైకి కదులుతుంది. నెమ్మదిగా నెమ్మదిస్తుంది. పై భాగంలో క్షణికంగా ఆగిపోతుంది. ఆపై నేరుగా నిలువు మార్గాన్ని కిందికి తీసుకుంటుంది. (చిత్రం 5.11b) పైకి వెళ్తున్నప్పుడు వస్తువు ఆగిపోయే వరకు దాని వేగం తగ్గుతూనే ఉంటుంది. దాని కదలిక దిశ మారుతుంది. మరియు

© KTBS NOT TO BE REPUBLISHED

కిందికి వచ్చేటప్పుడు వేగం పెరుగుతూనే ఉంటుంది. గురుత్వాకర్షణ శక్తి ప్రభావంతో వస్తువు నిలువ దిశలో కదిలినప్పుడు నిలువు కదలికలు, కదలికకు లోనవుతుంది అని మనం అంటాము.

5.5 బరువు మరియు దాని కొలతలు:


భూమి ఒక వస్తువును తన వెపుకు లాగే శక్తిని, ఆ వస్తువు యొక్క బరువు అంటారు. బరువు భూమి యొక్క వస్తువును ఎంత బలంగా లాగుతుందో కొలుస్తుంది, బరువు ఒక శక్తి కాబట్టి దానిని శక్తి యొక్క యూనిట్ లోనే కొలుస్తారు. బరువు యొక్క SI యూనిట్ కూడా న్యూటన్ (N) అవుతుంది.

ఇప్పుడు భూమి ప్రతి వస్తువు, సమాన శక్తితో లాగుతుందో లేదో తెలుసుకోవడానికి ప్రయత్నిద్దాం.

కార్యాచరణం 5.9: మనం అన్వేషిద్దాం

- ఒక స్ప్రింగ్ మరియు పెన్సిల్ బాక్స్, టిఫిన్ బాక్స్ మరియు ఒక చిన్న రాయి తీసుకొని, వివిధ ద్రవ్యరాశి ఉన్న కొన్ని వస్తువులను తీసుకోండి.
- స్ప్రింగ్ యొక్క ఒక చివరను మేకుకు వేలాడదీయండి. మరొక చివర నుండి ఒక వస్తువును వేలాడదీసి స్ప్రింగ్ ను గమనించండి. స్ప్రింగ్ సాగుతుందా?
- ఇప్పుడు ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా వేలాడదీయండి. మరియు ప్రతిసారి స్ప్రింగ్ సాగడాన్ని గమనించండి. ప్రతి వస్తువు వల్ల ఇలాగే అవుతుందా?

ఒక వస్తువును స్ప్రింగ్ నుండి వేలాడదీసినప్పుడు భూమి ఆ వస్తువు పై ప్రయోగించే శక్తి కారణంగా స్ప్రింగ్ సాగుతుంది.



చిత్రం 5.12

a) వేలాడుతును స్ప్రింగ్
b) స్ప్రింగ్‌ను నుండి వేలాగుతున్న రెండు వేర్వేరు వస్తువులు

© KSTBS NOT TO BE REPUBLISHED

స్ప్రింగ్‌లో కలిగే సాగుదల వేరువేరు వస్తువుల పై భిన్నంగా ఉంటుందని మనం కనుగొన్నాము. భూమి వేర్వేరు శక్తులతో వేరు వేరు వస్తువులను లాగుతుందని, ఇది సూచిస్తుందని అంటే వేర్వేరు వస్తువుల బరువు భిన్నంగా ఉంటుంది. ఒక వస్తువు బరువు కొలవడానికి మనం స్ప్రింగ్‌ను ఉపయోగించవచ్చా.

ఒక అడుగు ముందుకు

స్ప్రింగ్ త్రాసు అనేది బరువును కొలవడానికి ఉపయోగించే ఒక సాధారణ పరికరం. ఇది ఒక చివరి స్థిరంగా ఉండే స్ప్రింగ్ ను కలిగి ఉంటుంది. మరొక చివర కొక్కే చేయబడి ఉంటుంది. మనం కొక్కే నుండి ఒక వస్తువును వేలాడదీసినప్పుడు స్ప్రింగ్ సాగుతుంది. మరియు సాగదీయడం మొత్తం వస్తువు యొక్క బరువును ఇస్తుంది. న్యూటన్లలో బరువు శక్తిని చూపించడానికి/గుర్తించడానికి త్రాసు పై ఒక స్కేలు ఉంటుంది. సాధారణంగా గ్రాముల(g) లో ద్రవ్యరాశి విలువలను చూపించడానికి మరొక స్కేలు కూడా ఉంటుంది. ఈ విలువలు భూమిపై స్ప్రింగ్ బాలన్స్ ఉపయోగించబడుతుందని, భూమి యొక్క గురుత్వాకర్షణ శక్తి వస్తువును ఆకర్షించబడుతుందని ఊహిస్తూ గుర్తించబడింది.



©KTES NOT TO BE REPUBLISHED

స్ప్రింగ్ బ్యాలెన్స్ ను ఉపయోగించి బరువును కొలవడం నేర్చుకుందాం. అయితే ముందుగా ఉష్ణోగ్రతను మనం ఇంతకుముందు థర్మామీటర్ తో కొలవడం చూద్దాం. (కుతూహలం 6 తరగతిలో ఉష్ణోగ్రత మరియు దాని కొలత అనే అధ్యాయంలో చూపిన విధంగా)

కార్యాచరణం 5.10 మీరు గమనించండి


- చిత్రం 5.13 లో చూపిన స్ప్రింగ్ త్రాసును జాగ్రత్తగా చూడండి. అది కొలవగల గరిష్ట బరువు ఎంత? ఇది కొలవగల గరిష్ట బరువు 10N అందువలన ఈ స్కేలు 0 నుండి 10 న్యూటన్ల వరకు ఉంటుంది.

ఇప్పుడు స్ప్రింగ్ త్రాసు ద్వారా కొలవగల అతి చిన్న బరువును కనుగొనడానికి ప్రయత్నిద్దాం.

కార్యాచరణం 5.11: మనం ఇపుడు లెక్కిద్దాం

- చిత్రం 5.13లో చూపిన స్ప్రింగ్ బ్యాలెన్స్ ను చూసి కింది వాటిని గమనించండి.
- రెండు పెద్ద సూచికల మధ్య బరువు, వ్యత్యాసం ఎంత సూచించబడింది?
- 0 మరియు 01 న్యూటన్ మధ్యగల 01 న్యూటన్ మరియు 02 న్యూటన్ల మధ్య సూచించబడిన బరువు వ్యత్యాసం 1 న్యూటన్.
- ఈ రెండు పెద్ద మార్కుల మధ్య ఎన్ని విభాగాలు, చిన్న మార్కులు ద్వారా చూపబడ్డాయి. ఈ మార్కుల మధ్య ఐదు భాగాలు ఉన్నాయి.
- ఒక చిన్న విభజన ఎంత బరువును సూచిస్తుంది?

  ఒక చిన్న భాగహారం $\frac{1\ N}{5} = 0.2$ N చదవగలం.



చిత్రం 5.13: స్ప్రింగ్ బ్యాలెన్స్ మరియు దాని స్కేల్ యొక్క దగ్గరి చిత్రం

@KTBS NOT TO BE REPUBLISHED

ఇప్పుడు ఈ పద్ధతిని ఉపయోగించి మీకు ఇచ్చిన స్ప్రింగ్ బ్యాలన్స్ తో కొలవగల అతి చిన్న బరువు విలువను లెక్కించండి. మీ పాఠశాల ప్రయోగశాలలో స్ప్రింగ్ బ్యాలెన్సు ఉండవచ్చు. వాటి పరిధి మరియు అతి చిన్న భాగహారం విలువ భిన్నంగా ఉండవచ్చు. కాబట్టి మీరు ఉపయోగించబోయే స్ప్రింగ్ బ్యాలెన్స్ లేదా ఏదైనా ఇతర కరికరాన్ని జాగ్రత్తగా పరిశీలించడం. ఎల్లప్పుడూ అవసరం అని ఇప్పుడు స్ప్రింగ్ త్రాసు ను ఉపయోగించి, బరువుని ఎలా కొలవాలో నేర్చుకుందాం.

కార్యాచరణం 5.12 మనం కొలుద్దాం

- ఒక స్ప్రింగ్ బ్యాలెన్స్ మరియు కొన్ని వస్తువులను తీసుకోండి. స్ప్రింగ్ బ్యాలన్స్ కొలవగల గరిష్ట బరువు కంటే వస్తువులు బరువెనైవి కాకూడదని గుర్తుంచుకోండి, లేకుంటే అవి దెబ్బతినే అవకాశం ఉంది.
- వస్తువులను కొక్కేకి ఒక్కొక్కటిగా వేలాడదీయండి (చిత్రం 5.14) బరువు కోసంస్కేలు జాగ్రత్తగా చదవండి. మరియు మీ పరిశీలనలను పట్టిక 5.2 లో నమోదు చేయండి.

క్ర.సం	వస్తువు	బరువు (N)
1.	పెన్సిల్ బాక్స్	
2.	పాక్షికంగా నింపిన నీటిబాటిల్	



చిత్రం 5.14: వస్తువును స్ప్రింగ్ బ్యాలెన్స్‌కి వ్రేలాడ దీయబడినది.

© KTBS NOT TO BE REPUBLISHED


ఒక వస్తువు ద్రవ్యరాశిని కొలవడానికి స్ప్రింగ్ బ్యాలెన్స్ (చిత్రం. 5,13) లో ఎడమ వెపు చూపిన ద్రవ్యరాశి స్కేలు కోసం మీరు 5.10 నుండి 5.12 వరకు కృత్యాలను పునరావృతం చేయవచ్చు.

ఒక అడుగు ముందుకు

ఒక వస్తువు ద్రవ్యరాశిని పరోక్షంగా దాని బరువును కొలవడం ద్వారా స్ప్రింగ్ బ్యాలన్స్ ఉపయోగించి. లేదా దాని బరువును తెలిసిన ద్రవ్యరాశి ఉన్న వస్తువు బరువుతో భీమ్ బాలన్స్ ఉపయోగించి, పోల్చడం ద్వారా కొలవవచ్చు. ఒక వస్తువు యొక్క బరువు భూమి పై ప్రతి చోటా దాదాపు ఒకే విధంగా ఉంటుంది. కాబట్టి అన్ని ఆచరణాత్మక ప్రయోజనాల కోసం, దాని ద్రవ్యరాశి కనుగొనడానికి ఒక వస్తువును తూకం చేయడం ఆమోదయోగ్యమే.



మనం ఇంతకుముందు నేర్చుకున్నట్లుగా (కుతూహలం 6వ తరగతి లో మన చుట్టూ ఉన్న పదార్థాలు అనే అధ్యాయంలో) ద్రవ్యరాశి అనేది ఒక వస్తువులోని పదార్థం యొక్క పరిమాణం. మరియు దీనిని గ్రాములో లేదా కిలో గ్రాములో కొలుస్తారు. దాని విలువ ప్రతి దేశంలోనూ ఒకే విధంగా ఉంటుంది. మరోవైపు బరువు అనేది భూమి లేదా మరొక గ్రహం, ఒక వస్తువును లాగడానికి ఉపయోగించే గురుత్వాకర్షణ శక్తి. భూమిపై గురుత్వాకర్షణ శక్తి ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి చాలా కొద్దిగా మారవచ్చు మరియు వివిధ గ్రహాలపై చాలా భిన్నంగా ఉండవచ్చు. బరువు మారవచ్చు కానీ ద్రవ్యరాశి మారదు.



ఒక అడుగు ముందుకు

ఒక వస్తువు పై వివిధ గ్రహాల గురుత్వాకర్షణ శక్తి భిన్నంగా ఉంటుంది. అందువల్ల ఒక వస్తువు ద్రవ్యరాశి ఒకే విధంగా ఉన్నప్పటికీ, క్రింది పట్టికలో చూపిన విధంగా దాని బరువు, వేరువేరుగా వుంటుంది.



గ్రహం	భూమి	చంద్రుడు	అంగారదుడు	శుక్రుడు	బృహస్పతి
వస్తువు యొక్క ద్రవ్య రాశి	1 Kg	1 Kg	1 Kg	1 Kg	1Kg
వస్తువు బరువు	10 N	1.6 N	3.8 N	9 N	25.4 N

© KTRS NOT TO BE REPUBLISHED

ఒక అడుగు ముందుకు

రోజువారి జీవితంలో ముఖ్యంగా మనం సాధారణంగా ఉపయోగించే వస్తువుల విషయంలో భూమి దానిపై ప్రయోగించే శక్తి దాని బరువు కంటే ఒక వస్తువులోని పదార్థం పరిమాణం దాని ద్రవ్యరాశి పైన మనం ఎక్కువ ఆసక్తి చూపుతాము. అయితే ద్రవ్యరాశి యూనిట్లను ఉపయోగిస్తున్నప్పుడు ద్రవ్యరాశి అనే పదానికి బదులుగా బరువు అనే పదాన్ని సాధారణంగా ఉపయోగిస్తారు. ఉదాహరణకు గోధుమ సంచి బరువు 10 కిలోలు అని చెప్తారు కానీ, శాస్త్రీయ ఉపయోగం లో ఇది సరైనది కాదు. మరియు రోజువారి భాష మరింత సాధారణ అయినప్పటికీ సరైన పదాలను వాటి సరైన యూనిట్లతో ఉపయోగించడం ముఖ్యం.



©KTBS NOT TO BE REPUBLISHED

5.6 తేలడం మరియు మునగడం

నీటితో నిండిన బకెట్ నుండి మగ్గును ఉపయోగించి, నీటిని తీస్తున్నప్పుడు మగ్గు నీటిలో ఉన్నప్పుడు తేలికగా అనిపించడం మీరు గమనించారా? దీని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం



మనం కొన్ని వస్తువులు నీటిపై ఉంచితే, వాటిలో కొన్ని తేలుతాయి, మరికొన్ని కిందికి పడిపోతాయి భూమి యొక్క గురుత్వాకర్షణ. శక్తి అన్ని వస్తువుల పై పనిచేస్తుంది, మరి అన్నివస్తువులు ఏందుకు కిందికి వడవు?

కార్యాచరణం 5.13 మనం పరిశోదిద్దాం.

- ఒక ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ (దాని మూత గట్టిగా మూసి ఉంటుంది) మరియు ఒక బకెట్ నిండా నీటిని తీసుకోండి.
- బాటిల్ ను నీటిలోకి తోయండి. (చిత్రం 5.15) మీరు పైకి నెట్టబడుతున్నట్లు భావిస్తున్నారా? బాటిల్ ను వదలండి. అది పైకి ఎగిరిపోతుందా?

మీరు పైకి నెట్టబడినట్లు భావించి ఉంటారు. మరియు సీసా నీటి ఉపరితలంపై తిరిగి బౌన్స్ అవుతుంది. దీని అర్థం మీరు సీసా పైన, పై దిశలో బలాన్ని ప్రయోగిస్తుందని సూచిస్తుంది. వాస్తవానికి అన్ని ద్రవాలు ఒకే విధమైన బలాన్ని ప్రయోగిస్తాయి. ఒక ద్రవం పై దిశలో ఒక వస్తువుపై ప్రయోగించే బలాన్ని అప్ స్ట్రెస్ లేదా తేలి ఆడే శక్తి అంటారు.



చిత్రం 5.15: ప్లాస్టిక్ బాటిల్ నీటిలో తేలడం

వస్తువును ద్రవంలో ఉంచినప్పుడు భూమి వల్ల కలిగే గురుత్వాకర్షణ శక్తి దానిపై కిందికి పని చేస్తుంది, కానీ ద్రవంపై దిశలో దానిపై ఒక తెలియాడే శక్తిని ప్రయోగిస్తుంది.

గురుత్వాకర్షణ శక్తి తెలియాడే శక్తి కంటే ఎక్కువగా ఉంటే వస్తువు మునిగిపోతుంది, కానీ రెండు శక్తులు సమానంగా ఉంటే వస్తువు తేలుతుంది. శక్తిపై ఆధారపడి ఉండే రకాల్లో ఒకటి ద్రవసాంద్రత మీరు ఈ పుస్తకంలో తర్వాతి అధ్యాయంలో సాంద్రత గురించి నేర్చుకుంటారు.


© KTBS NOT TO BE REPUBLISHED

ఒక అడుగు ముందుకు

ఒక వస్తువు పూర్తిగా లేదా పాక్షికంగా ద్రవంలో మునిగిపోయినప్పుడు అది స్థానభ్రంశం చేసే ద్రవ బరువుకు సమానమైన పై శక్తిని అనుభవిస్తుందని ప్రసిద్ధ గ్రీకు శాస్త్రవేత్త ఆర్కిమెడిస్ కనుగొన్నాడు. దీనిని ఆర్కిమెడిస్ సూత్రం అంటారు. ఒక వస్తువు ద్వారా స్థానభ్రంశం చెందిన ద్రవం యొక్క బరువు, వస్తువు యొక్క బరువు కంటే తక్కువగా ఉంటే ఆ వస్తువు ద్రవంలో మునిగిపోతుంది. స్థానభ్రంశం చెందిన ద్రవం యొక్క బరువు వస్తువు యొక్క బరువుకు సమానంగా ఉంటే, ఆ వస్తువు ద్రవంలో తేలుతుంది.



ఎప్పుడైనా విన్నారా.....



నీటిపై తేలగల కొన్ని రాళ్లు ఉన్నాయి. అలాంటి ఒక రాయి ఇది అగ్ని పర్వతంలో విస్ఫోటనాల సమయంలో ఏర్పడుతుంది. చాలా వాయువు మరియు నీటి ఆవిరితో కూడిన లావా తర్వాత చల్లబడినప్పుడు దాని లోపల చిన్న వాయువు బుడగలను బంధిస్తుంది. ఇది నీటి కంటే తక్కువ సాంద్రత కలిగిన గాలి పాకెట్లతో నిండిన తేలికైన రసాయనాలను సృష్టిస్తుంది మరియు దీనిపై తేలుతుంది.





స్నాప్ షాట్స్

- ఒక వస్తువు మరొక వస్తువుతో సంఘర్షణ చెందడం వలన ఏర్పడే బలాన్ని ఆ వస్తువు పై నెట్టడం లేదా లాగడం అంటారు.
- శక్తి యొక్క SI యూనిట్ న్యూటన్ మరియు దాని చిహ్నం N.
- శక్తులు స్పర్శ ఉన్నా లేదా లేకున్నా పనిచేయగలవు
- కండరాల శక్తి మరియు ఘర్షణ శక్తి సంపర్క శక్తులు.
- అయస్కాంత శక్తి గురుత్వాకర్షణ శక్తి మరియు స్థిర విద్యుత్ శక్తి అనేవి సంపర్కరహిత శక్తులు.
- బలం ఒక వస్తువు వేగాన్ని దాని కదలిక దిశను లేదా రెండింటిని మార్చగలదు బలం ఒక వస్తువు ఆకారాన్ని మార్చగలదు.
- ఒక వస్తువు కదిలినప్పుడు లేదా మరొక ఉపరితలంపై కదలడానికి ప్రయత్నించినప్పుడు పనిచేసే బలాన్ని ఘర్షణ శక్తి అంటారు ఇది వస్తువు కదులుతున్న లేదా కదలడానికి ప్రయత్నిస్తున్న దిశకు వ్యతిరేక దిశలో పనిచేస్తుంది.
- ఒక అయస్కాంత మరొక అయస్కాంతం లేదా అయస్కాంత పదార్థం పై ప్రయోగించే బలాన్ని అయస్కాంత శక్తి అంటారు.
- ఒక ఛార్జ్ చేయబడిన వస్తువు మరొక చార్జి చేయబడిన వస్తువు్ పై ప్రయోగించే బలాన్ని ఎలెక్ట్రోస్టాటిక్ శక్తి అంటారు.

© @IBS NOT TO BE REPUBLISHED

- భూమి వస్తువులను తన వెపు ఆకర్షించుకునే శక్తిని గురుత్వాకర్షణ శక్తి అంటారు ఇది ఎల్లప్పుడూ ఆకర్షణీయమెన శక్తి.
- భూమి ఒక వస్తువును తన వెపు లాగే శక్తిని ఆ వస్తువు యొక్క బరువు అంటారు బరువు యొక్క SI యూనిట్ న్యూటన్ N.
- ఒక వస్తువు యొక్క ద్రవ్యరాశి మారదు అయితే దాని బరువు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మారవచ్చు.
- ఒక వస్తువును ద్రవంలో ముంచినప్పుడు ఆ ద్రవం పై దిశలో ఉన్న వస్తువుపై ప్రయోగించే బలాన్ని తేలాడే శక్తి అంటారు.

నిలువ వరస Aలోని అంశాలు నిలువు వరుస Bలోని అంశాలతో జత చేయండి.

నిలువు వరుస A *(బలం రకం)*	నిలువు వరుస B *(ఉదాహరణ)*
i) కండరాల శక్తి	a) బౌండరీగీత తాకే ముందు క్రికెట్ బంతి దానం తట అదే ఆగిపోవడం.
ii) అయస్కాంత శక్తి	b) ఒక పిల్లవాడు స్కూల్ బ్యాగ్ ఎత్తడం
iii) ఘర్షణ శక్తి	c) చెట్టు నుండి రాలుతున్నపండు
iv) గురుత్వాకర్షణ శక్తి	d) ఉన్ని వస్త్రం పై బెలూన్ రుద్దడం వల్ల వెంట్రుకలు ఆకర్షిస్తాయి.
v) విద్యుత్ స్థితి స్థాపక శక్తి	e) ఉత్తరం వైపే దిక్సూచి సూది.

@KTBS NOT TO BE REPUBLISHED

2. మీరు ఇప్పటివరకు నేర్చుకున్న విషయాల ఆధారంగా కొన్ని ప్రశ్నలను సిద్ధం చేసుకోండి. క్రింది ప్రకటనలో నిజమో కాదో పేర్కొనండి

i) ఒక వస్తువు యొక్క చలన వేగాన్ని మార్చడానికి ఎల్లప్పుడూ ఒక శక్తి అవసరం.

ii) ఘర్షణ కారణంగా బంతి చదునెన నేలపై దొర్లడం వేగం పెరుగుతుంది.

iii) కొద్ది దూరంలో ఉంచిన రెండు చార్జ్ వస్తువుల మధ్య ఎటువంటి బలం ఉండదు.

3. ఉన్ని వస్త్రంతో రుద్దిన రెండు బెలూన్లను ఒకదానికొకటి దూరంగా తీసుకొస్తారు ఏమి జరుగుతుంది మరి ఎందుకు?

4. మీరు ఒక గ్లాస్ నీటిలో ఒక నాణెం వేస్తే అది మునిగిపోతుంది కానీ మీరు నీటిలో ఒక పెద్ద చెక్కదిమ్మెను ఉంచినప్పుడు అది తేలుతుంది వివరించండి.

5. ఒక బంతిని పైకి విసిరితే అది నెమ్మదిస్తుంది క్షణికంగా పూర్తిగా అగి తిరిగి నేల పైకి వస్తుంది. బంతి పై పని చేసే బలాల పేర్లు మరియు వాటి దిశలను పేర్కొనండి.

i) దాని పై కదలిక సమయంలో.

ii) దాని క్రింది కదలిక సమయంలో.

iii) దాని అత్యున్నత స్థానంలో.

6. ఒక బంతి P వద్ద నుండి విడుదలై ఒక, ఏటవాలు తలంపై మరియు క్షితిజ సమాంతర ఉపరితలం వెంట కదులుతుంది చిత్రం 5.16లో చూపబడింది ఇది క్షితిజ సమాంతర ఉపరితలంపై ఏ బిందువు వద్ద ఆగుతుంది బంతిని బిందువు పై నుండి విడుదల చేసినప్పుడు అది బిందువు ముందు ఆగే విధంగా ఆలోచించండి. (i) బిందువు A కి ముందు (ii) బిందువు (A) దాటిన తరువాత




చిత్రం 5.16

7. కొన్నిసార్లు పాలిష్ చేసిన లేదా మంచు నేలల వంటి నునుపైన ఉపరితలాలపై ఎందుకు జారిపోతాము వివరించండి?

8. ఒక వస్తువుపై ఏదైనా బలం ఏకరీతిగా లేని కదలికలో ప్రయోగించబడుతుందా?

9. చంద్రునిపై ఒక వస్తువు బరువు భూమి పై దాని బరువులో ఆరవ వంతు అవుతుంది ఈ మార్పుకు కారణం ఏమిటి? ఆ వస్తువు ద్రవ్యరాశి భూమిపై కూడా దాని ద్రవ్యరాశిలో ఆరవ వంతు అవుతుందా?

మీ స్నేహితులు వేసిన ప్రశ్నలను ఆలోచించి సమాధానం చెప్పడానికి ప్రయత్నించండి.



చిత్రం 5.17

© SCERT NOT TO BE REPUBLISHED


10. ఒకే పరిమాణం మరియు ఆకారంలో ఉండి, వేరువేరు పదార్థాలతో తయారు చేయబడిన మూడు వస్తువులు 1,2 మరియు 3 నీటిలో ఉంచబడ్డాయి అవి చిత్రం 5.17 లో చూపిన విధంగా వేర్వేరు లోతులకు మునిగిపోతాయి 1, 2 మరియు 3 అనే మూడు వస్తువుల బరువులు వరుసగా W_1, W_2 మరియు W_3 అయితే అప్పుడు.

(i) $W_1 = W_2 = W_3$
(ii) $W_1 > W_2 > W_3$
(iii) $W_2 > W_3 > W_1$
(iv) $W_3 > W_1 > W_2$

మీ స్నేహితులు వేసిన ప్రశ్నలను ఆలోచించి సమాధానం చెప్పడానికి ప్రయత్నించండి.

ఆవిష్కరించండి, రూపకల్పన చేయండి మరియు చర్చించండి


- ప్లాస్టిక్, ఉన్ని, పట్టు, రబ్బర్, పాలిథిన్ కాగితం మరియు లోహాలు వంటి వివిధ పదార్థాలతో తయారు చేసిన వస్తువులను సేకరించండి? ఒక పదార్థాన్ని మరొక పదార్థంతో రుద్ది అది చిన్న కాగితపు ముక్కలను ఆకర్షిస్తుందో లేదో తనిఖీ చేయండి అంటే అది చార్జ్ అవుతుందో లేదో తనిఖీ చేయండి మీ పరిశీలనలను క్రమబద్ధమైన పద్ధతిలో నమోదు చేసి పరిశోధన పత్రాన్ని వ్రాయండి.



- గురుత్వాకర్షణ శక్తి అదృశ్యమయ్యే ఒక దశ్యాన్ని ఊహించుకోండి ఒక కథను రూపొందించండి మీ కథను ప్రదర్శించడానికి ఒక కార్టూన్స్ స్క్రిప్టును సృష్టించండి.
- మీ తరగతి గదిలో ఈ అంశంపై చర్చను నిర్వహించండి ఘర్షణ ఒక అవసరమా లేదా సమస్య చర్చను నమోదు చేసుకొని ఘర్షణ ఎక్కడ అవసరం మరియు అది ఎప్పుడు సమస్య అవుతుంది పేర్కొనండి.

© KSEEB NOT TO BE REPUBLISHED

- మీ ఉపాధ్యాయుల సహాయంతో మీ సొంత స్ప్రింగ్ బాలన్స్ తయారు చేసుకోండి మరియు ప్రామాణిక బరువులను ఉపయోగించి దానిని క్రమాంకనం చేయండి ఇప్పుడు వివిధ వస్తువుల బరువులను కొలిచే వివిధ వస్తువుల బరువులు మరియు ద్రవ్యరాశి నిష్పత్తిని లెక్కించండి మీరు ఒక నమూనాను గమనించారా.
- ఎలక్ట్రోస్కోప్ అనేది ఒక వస్తువును విద్యుత్తుతో దార్జి చేయబడిందో లేదో నిర్ధారించగల పరికరం మీరు మీ తరగతిలో మీ ఉపాధ్యాయుల సహాయంతో మీ సొంత ఎలక్ట్రోస్కోపిక్ చిత్రం ఐదు పాయింట్ ఒకటి ఎనిమిది తయారు చేసుకోవచ్చు పరికరాన్ని పరీక్షించవచ్చు మీరు ఈ ఎలక్ట్రోస్కోప్ ను ఏ ఇతర మార్గాలలో ఉపయోగించవచ్చు అన్వేషించండి.



చిత్రం : 5.18

NOT TO BE REPUBLISHED @KTBS



పీడనం, గాలులు, వరదలు మరియు తుఫానులు

(Pressure, winds, Storms and cyclones)

6

Z9J1C1

@KTBS NOT TO BE REPUBLISHED

పరిశోదించండి మరియు పర్యాయంగా అలోచించు

- కొన్ని రోజులలో గాలులు, ఇతర రోజులు కంటే ఎందుకు వేగంగా వీస్తాయి?
- నీటి ట్యాంకులు సాధారణంగా ఎత్తులో ఎందుకు ఉంచబడతాయి?
- తుఫాను మరియు వరదలు ఎందుకు సంభవిస్తాయి? భూమి తిరగడం ఆగిపోతే తుఫానులు ఏర్పడతాయా?
- మీ ప్రశ్నలు చర్చించండి.

_____

_____ ?



నేలపైన పడిన ఆకులు గాలిలో తిరుగుతూ లేదా కొట్టుకుపోతూ ఉండటం. బలమైన గాలులు వచ్చినప్పుడు చెట్లు ఊగడం లేదా వంగడం మీరు గమనించి ఉంటారు. పడిపోయిన ఆకులు గాలిలో ఎందుకు పైకి లేస్తాయో లేదా చెట్లు ఎందుకు ఊగుతాయో లేదా వంగుతాయో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? గాలికి పడిపోయిన ఆకులపైశక్తిని ప్రయోగించి, వాటిని పైకి లేపుతుంది. లేదా చెట్లపైగాలి వల్ల కలిగే శక్తి యొక్క ఇతర సారూప్య ప్రభావాలను గుర్తించి గుర్తు చేసుకోండి.ఉదాహరణకు తలుపులు చప్పుడు చేయడం లేదా కిటికీలు చప్పుడు చేయడం లేదా బట్టలు ఆరబెట్టడం. గాలి వల్ల కలిగే శక్తి దీన్ని ఎలా చేస్తుంది? గాలి వల్ల కలిగే శక్తి గాలి పీడనాన్ని సృష్టిస్తుంది. ఇది ఈ ప్రభావాలకు కారణం అవుతుంది. ఈ అధ్యాయంలో శక్తి మరియు పీడనం మధ్య సంబంధాన్ని మనం అన్వేషిస్తాము. మరియు ఉరుములు తుఫానులు మరియు వరదలు వంటి శక్తివంతమైన సహజ సంఘటనలు, అవి ఎలా రూపొందిస్తాయో అర్థం చేసుకుంటాము

6.1. పీడనం (ఒత్తిడి)

మేఘు మరియు ఆమె సోదరుడు పవన్ పిక్నిక్ కి వెళ్తున్నారు. వారు తమ బ్యాగుల్లో ఒకేలాంటి వస్తువులను తీసుకొని పిక్నిక్ పార్క్ కు నడుస్తూ ఉంటారు. (చిత్రం 6.1) దారిలో, పవన్ తన బ్యాగ్ ని సరిచేసుకుంటూ ఉంటాడు. మరియు అసౌకర్యంగా కనిపిస్తాడు. మేఘు నీ బ్యాగ్ తో ఏదైనా సమస్య ఉందా? అని అడుగుతుంది. పవన్ అవును నా భుజాలు నొప్పిగా ఉన్నాయి అని సమాధానం ఇస్తాడు. మెగా మా ఇద్దరి బ్యాగులో సమాన బరువుగా ఉన్నాయి. నీ బ్యాగ్ ఎందుకు నొప్పిగా ఉంది, నాది ఎందుకు నొప్పిగా లేదు? అని అంటుంది. పవన్ ఒక నిమిషం ఆలోచించి బహుశా మన బ్యాగుల పట్టీలలో తేడా వల్ల కావచ్చు, నా బ్యాగుకు చిన్నపట్టీలు ఉన్నాయి. నీ బ్యాగుకి వెడల్పు పట్టీలు ఉన్నాయి అని అంటాడు.



చిత్రం 6.1: మేఘు మరియు పవన్ తమబ్యాగులను మోస్తున్నారు

పట్టీల ఆకారం లేదా పరిమాణం నిజంగానే తేడాను కలిగిస్తుందా? మనం తెలుసుకోవడానికి ప్రయత్నిద్దాం.

మనం ఒక బ్యాగును మోసుకు వెళ్ళేటప్పుడు మన భుజాలపైపని చేసే గురుత్వాకర్షణ శక్తి కారణంగా దాని బరువు మనకు తెలుస్తుంది. చిన్న పట్టీలు ఉన్న బ్యాగు బరువు మన భుజాల యొక్క చిన్న ప్రాంతం పైపనిచేస్తుంది. అయితే వెడల్పు పట్టీలు ఉన్న బ్యాగు బరువు మన భుజాల యొక్క పెద్ద ప్రాంతంలో విస్తరించి ఉంటుంది. ఈ కారణంగానే చిన్న పట్టీలు ఉన్న బ్యాగు కంటే వెడల్పు పట్టీలు ఉన్న బ్యాగులు మోయడం మనకు మరింత

© KSEEB NOT TO BE REPUBLISHED

సుఖంగా అనిపిస్తుంది. అయినప్పటికీ రెండు బ్యాగుల్లో ఒకే బరువు కలిగి ఉంటాయి. బలం పనిచేసే ప్రాంతం ప్రమేయం ఉన్నందున మనం పీడనం అని పిలవబడే పరిమాణాన్ని నిర్వచిస్తాము. ఇది శక్తికి యూనిట్ వైశాల్యానికి సమానం.

కాబట్టి పీడనం = బలం / వైశాల్యం

ఈ దశలో, ఒత్తిడిని లెక్కించాల్సిన ఉపరితలానికి బలంబంగా పనిచేసే శక్తులను మాత్రమే మనం పరిశీలిస్తాము.



చిత్రం 6.2 వెడల్పు మరియు సన్నని హ్యాండిల్స్ కలిగిన బకెట్లు.

చిన్న పట్టీలతో పోలిస్తే వెడల్పైన పట్టీలు మన భుజాలపైబ్యాగులు కలిగించే ఒత్తిడిని తగ్గిస్తాయి. అందువల్ల వెడల్పు పట్టీలు ఉన్న బ్యాగులు మోయడం మనకు మరింత సౌకర్యంగా ఉంటుంది. చిన్న హ్యాండిల్ తో కంటే వెడల్పు హ్యాండిల్ తో నీటిని నింపిన బకెట్ ఎత్తడం సులభం అని ఇప్పుడు మీకు అర్థమైందా? (చిత్రం 6.2) అదేవిధంగా, మనుషులు కుండలు లేదా కూరగాయల బుట్టలు వంటి వస్తువులను తమ తలపైమోస్తున్నప్పుడు, వారు తరచుగా బరువుల కింద ఒక గుండ్రని గుడ్డ ముక్కను ఉంచుతారని మనం చూసాము (చిత్రం 6.3) రెండు సందర్భాలలోను, బరువు పని చేసే ప్రాంతాన్ని పెంచడం ద్వారా ఒత్తిడిని తగ్గించడం లక్ష్యం.



చిత్రం 6.3 బరువులు మోస్తున్న వ్యక్తులు.

పీడనం అనగా ప్రమాణ వైశాల్యానికి లంబంగా పనిచేసే బలం. అని నిర్వచించవచ్చు. శక్తి యొక్క SI యూనిట్ న్యూటన్ మరియు వైశాల్యం చదరపు మీటర్లు, కాబట్టి పీడనం యొక్క ఎస్ఐ యూనిట్ న్యూటన్/ చదరపు మీటర్లు (N/M^2. ఈ యూనిట్ ను పాస్కల్ అని కూడా పిలుస్తారు. దీనిని Pa అని సూచిస్తారు.

2చ. మీ వైశాల్యం గల కార్డు బోర్డు పై100 Nబలాన్ని ప్రయోగిస్తే, ప్రయోగించే ఒత్తిడి ఇలా ఉంటుంది.

$$\text{పీడనం} = \frac{\text{బలం}}{\text{వైశాల్యం}} = \frac{100\ \text{N}}{2\ \text{m}^2} = 50\ \text{N/m}^2$$

నిత్య జీవితంలో ఒత్తిడి పాత్ర పోషించే అనేక పరిస్థితులు ఉన్నాయి .పట్టిక 6.1 లో ఇవ్వబడిన కార్యాచరణను నిర్వహించండి మరియు మీ పరిశీలనలను నమోదు చేయండి. ప్రతీ కార్యాచరణానికి చేపట్టే చర్య విధానాన్ని ఒత్తిడి ఎలా ప్రభావితం చేస్తుందో వివరించండి.


© KIRS NOT TO BE REPUBLISHED

భద్రత మొదటి ప్రాధాన్యత



పట్టిక 6.1 లో జాబితా చేయబడిన కార్యకలాపాలు పెద్దల పర్యవేక్షణలో నిర్వహించబడాలి.

పట్టిక 6.1 మీ పరిశీలనలను నమోదు చేయండి

కార్యాచరణం	చర్య యొక్క పద్ధతులు		చేయడం సులభమా లేదా కష్టమా కారణాలు
ఇనుప మేకును కొట్టడం.	 మేకు తల పైన	 మేకు మొన ద్వారా	
ఆపిల్ ను కత్తితో కోయడం.	 కత్తి యొక్క పదునైన అంచును ఉపయోగించడం.	 కత్తి యొక్క మొద్దు బారిన అంచును ఉపయోగించడం	


@KTBS NOT TO BE REPUBLISHED

పట్టిక 6.1 లోని మీ పరిశీలనల నుండి మీరు ఏమి గమనించగలరు? బలం ప్రయోగించే ప్రాంతం తక్కువ ఉన్నప్పుడు, ఫలిత పీడనం ఎక్కువగా ఉంటుందని, కొన్ని పనులు చేయడం సులబతరం అవుతుందని,మేము నిర్ధారించాము. అందుకే మేకును దాని కొనల మొన చివరతో కొట్టడం సులభం మరియు ఆపిల్ ను కత్తి యొక్క పదునైన అంచుతో కోయడం సులభం. మీ



చిత్రం 6.4 ఓవర్ హెడ్ ట్యాంక్.

ప్రాంతంలో నీటి సరఫరా కోసం ఉపయోగించే ఇళ్లపైకప్పులపైఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను(చిత్రం 6.4) మీరు చూసి ఉంటారు, ఈ ట్యాంకులను ఎల్లప్పుడూ ఎత్తులో ఎందుకు ఉంచుతారు?




క్రింది కార్యాచరణను నిర్వహించడం ద్వారా తెలుసుకుందాం.

కార్యాచరణం 6.1 మనం ప్రయత్నించి తెలుసుకుందాం.

- చిత్రం 6.5 లో చూపిన విధంగా ఒకే పొడవు (సుమారు 25 cm) కానీ వేర్వేరు వ్యాసాలు కలిగిన రెండు పారదర్శక గాజు లేక ప్లాస్టిక్ పైపులను తీసుకోండి.
- రెండు మంచి నాణ్యత గల రబ్బరు బెలూన్లను తీసుకొని, ప్రతి పైపుకు ఒక చివర వాటిని అతికించండి.
- చిత్రం 6.5 లో చూపిన విధంగా పైపులను స్టాండ్ పైబిగించండి.
- ఇప్పుడు రెండు పైపులను దాదాపు సగం వరకు నీటితో నింపండి.
- బెలూన్లకు ఏమి జరుగుతుందో గమనించండి.
- రెండు బెలూన్లు ఉబ్బుతాయా? అవి ఒకే స్థాయిలో ఉబ్బుతాయా?


NOT TO BE REPUBLISHED @KTBS




చిత్రం 6.5 నీటి స్తంభాల సమాన ఎత్తులు బెలూన్లలో సమానంగా ఉబ్బడాన్ని చేస్తాయి

ఈ క్రమము నుండి మీరు ఏమి గమనించగలరు? రెండు స్థాయిలో ఉబ్బుపోతాయని మీరు గమనించి ఉంటారు. ఎందుకలా ఉంది? పేరుపేరు వ్యాసాల కారణంగా రెండు పైపులలోని నీటి బరువు భిన్నంగా ఉంటుందని గమనించండి? అయితే రెండు టెలూన్లలో ఉబ్బరం ఒకేలా ఉంటుంది. దీని అర్థం పైపులలోని నీటి బరువు టెలూన్ల ఉబ్బరం యొక్క పరిధికి బాధ్యత వహించదు.

నీటి స్తంభం ఒత్తిడిని కలిగిస్తుందా? అవును నీటి స్తంభం కలిగించే పీడనమే ఉబ్బుడానికి కారణం. అందుకే వాటి వ్యాసం భిన్నంగా ఉన్నప్పటికీ, సమాన నీటి స్తంభం ఎత్తులు టెలూన్లలో ఉన్నప్పటికీ సమాన ఉభయత్తులను ఉత్పత్తి చేస్తాయి.





©KTBS NOT TO BE REPUBLISHED

చిత్రం 6.6 నీటి స్తంభం యొక్క ఎత్తు ఎత్తులు బెలూన్ ఉబ్బేటట్లు చేస్తాయి.

చిత్రం 6.5 లో ఉపయోగించిన పైపులలో దేనిలోనైనా కొంచెం ఎక్కువ నీరు పోయాలి, బెలూన్ ఉబ్బడాన్ని గమనించండి. ఈ ప్రక్రియను కొన్నిసార్లు పునరావృతం చేయండి, ప్రతిసారి ఎక్కువ నీటిని కలుపుతూ, చిత్రం 6.6 లో చూపిన విధంగా ఉబ్బిన పరిధిని గమనించండి.

రబ్బరు బెలూన్ ఉబ్బిన పరిమాణానికి మరియు పైపులోని నీటి స్తంభం ఎత్తుకు మధ్య మీకు ఏదైనా సంబంధం కనిపిస్తుందా? నీటి స్తంభం ఎత్తు పెరిగే కొద్దీ బెలూన్ ఉబ్బడం పెరుగుతుందని మీరు గమనించి ఉంటారు.


అందువల్ల, పైపులోని నీటికి నీటి స్తంభం ఎత్తు పెరిగే కొద్దీ, పైపు అడుగున పీడనం కూడా పెరుగుతుంది. దీనివల్ల బెలూన్ మరింత ఉబ్బిపోతుంది. కాబట్టి, ఒక పాత్రలో ద్రవం కలిగించే పీడనం దాని స్తంభం ఎత్తు పైఆధారపడి ఉంటుందని మనం చెప్పవచ్చు. కొళాయిలో పీడనం పెరిగేలా ఓర్ హెడ్ ట్యాంకులను ఎత్తులో ఉంచడానికి ఇదే కారణం, ఫలితంగా కొళాయిల నుండి మంచినీటి ప్రవాహం వస్తుంది.

మీరు మూడు అంతస్తుల భవనంలోని రెండవ అంతస్తులోని నివసిస్తున్నారని అనుకుందాం మరియు పైఅంతస్తులో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు ఉంచబడింది మీకు లేదా మొదటి అంతస్తులోని మీ స్నేహితుడికి మరింత శక్తివంతమైన కొళాయినీరు అందుతుందా? కారణాలు తెలియజేయండి.

ద్రవాలు కూడా పాత్ర గోడలపై ఒత్తిడిని కలిగిస్తాయా? క్రింది కార్యాచరణం నిర్వహించడం ద్వారా తెలుసుకుందాం.

@KTBS NOT TO BE REPUBLISHED

కార్యాచరణం 6.2 మనం తెలుసుకుందాం.



చిత్రం 6.7 ద్రవం పాత్ర గోడలపై ఒత్తిడిని కలిగిస్తుంది.

- ఉపయోగించిన ప్లాస్టిక్ సీసాని తీసుకొని దాని మూతను తీసివేయండి. సూది లేదా మేకు ఉపయోగించి కింది నాలుగు చిన్న రంధ్రాలు చేయండి రంధ్రాలు చిత్రం 6.7 లో చూపిన విధంగా క్రింద నుండి అదే ఎత్తులో ఉండేలా చూసుకోండి. (రంధ్రం చేయడం కష్టంగా అనిపిస్తే, మీరు సూదిని కొద్దిగా వేడి చేసి, రంధ్రాలు చేయడానికి దానిలో గుచ్చవచ్చు)
- రంధ్రాలను టేపుతో మూసివేసి, బాటిల్ ను నీటితో నింపండి.


- ఇప్పుడు, అన్ని రంధ్రాల నుండి టేప్ ని ఒకేసారి తొలగించండి.
- మీరు ఏమి గమనిస్తారు?

సీసా వైపు ఉన్న రంధ్రాల ద్వారా నీరు బయటకు ప్రవహిస్తున్నట్లు మీరు గమనించారు. పరిశీలన నుండి మీరు ఏమి ఊహించగలరు? నీరుకంటెనర్ వైపు కూడా ఒత్తిడిని కలిగిస్తుందని ఇది సూచిస్తుంది. అందువల్ల, ద్రవాలు కంటెనర్ దిగువన మాత్రమే కాకుండా దాని వైపు కూడా ఒత్తిడిని కలిగిస్తాయని మనం నిర్ధారించవచ్చు. వాస్తవానికి ద్రవాలు అన్ని వైపింకు ఒత్తిడిని కలిగిస్తాయి.

నీటి పైపులలోని జాయింట్లు లేదా రంధ్రాల నుండి నీరు ఫౌంటెన్ లాగా బయటకు రావడం మీరు చూసి ఉంటారు. ఇది ఎందుకు జరుగుతుందో మీరు వివరించగలరా? పైపుల గోడల పైనీరు కలిగించే ఒత్తిడి వలన అని అనుకుంటున్నారా?

ఎప్పుడైనా విన్నారా

ఆనకట్ట యొక్క కింది భాగం, పైభాగం కంటే చాలా వెడల్పుగా ఉంటుందని మీకు తెలుసా? ఎందుకంటే విస్తృత ఆధారం ఆనకట్ట నిర్మాణానికి మద్దతు ఇవ్వడమే కాకుండా, దిగువ ఉన్న క్షితిజ సమాంతర నీటి పీడనాన్ని కూడా తట్టుకుంటుంది. (చిత్రం 6.8) ఆనకట్టలో నిల్వ చేయబడిన నీరు, నీటిమట్టం ఎత్తు కారణంగా ఆనకట్ట యొక్క పక్క గోడలపై, అడ్డంగా మరియు నేలపై నిలువుగా ఒత్తిడిని కలిగిస్తుంది. అడ్డంగా పనిచేసే పీడనం దాని అడుగుభాగం దగ్గర చాలా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఒత్తిడిని తట్టుకోవడానికి ఆనకట్ట యొక్క ఆధారం వెడల్పుగా చేయబడుతుంది. గాలి కూడా ఒత్తిడిని కలిగిస్తుందో లేదో ఇప్పుడు అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం.



చిత్రం 6.8 ఆనకట్ట



@KSEPS NOT TO BE REPUBLISHED


6.2 గాలి ద్వారా కలిగే పీడనం లేదా ఒత్తిడి.

మన చుట్టూ గాలి ఉందని మనకు ఇప్పటికే తెలుసు. భూమి చుట్టూ ఉన్న గాలి కవచనాన్ని వాతావరణం అంటారు. వాతావరణం గాలిలో నైట్రోజన్, ఆక్సిజన్, ఆర్గాన్, కార్బన్ డయాక్సైడ్ మరియు ఇతర వాయువులు తక్కువ పరిమాణంలో ఉంటాయి. వాతావరణం భూమి ఉపరితలం నుండి చాలా కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంటుంది.

వాతావరణం పీడనాన్ని కలిగిస్తుందో లేదో ఈ క్రింది కార్యాచరణం చేయడం ద్వారా తెలుసుకుందాం.

కార్యాచరణం 6.3 మనం అన్వేషిద్దాం.

- ఒక కాగితపు ప్లేటు తీసుకొని, దానిని తలకిందులుగా చేసి, చిత్రం 6.9 a లో చూపిన విధంగా ఒక కర్రను అతికించండి. దానిని ఒక సమతల ఉపరితలంపైఉంచండి.ఒక 70 cm × 56 cm సెజ్జులో ఉన్న రెండు ఒకే విధంగా ఉండే చార్ట్ పేపర్ షీట్ ను తీసుకొని, ఒక షీట్ ను రెండుసార్లు మడిచి మధ్యలో రంధ్రం చేయండి.
- మడిచి పెట్టిన చార్ట్ పేపర్ కర్ర బయటకు వచ్చే అంతా పెద్దదిగా చిత్రం 6.9b లో చూపిన విధంగా మడిచిన కాగితాన్ని తలకిందులుగా చేసి పేపర్ ప్లేట్ పైన ఉంచండి.



చిత్రం 6.9a తలకిందులుగా ఉన్న కాగితపు ప్లేటు అమరిక.



చిత్రం 6.9b రెండు మడతలు కలిగిన చార్ట్ పేపర్ తో తలకిందులుగా ఉన్న పేపర్

@KTBS NOT TO BE REPUBLISHED

- ఇప్పుడు కర్రను ఉపయోగించి మడిచి పెట్టిన షీట్ తో కప్పబడిన కాగితపు పలకను ఎత్తడానికి ప్రయత్నించండి.
- దాన్ని ఎత్తడానికి ఎంత శ్రమ అవసరమో గమనించండి.
- ఇప్పుడు మడిచిన పేపర్ స్థానంలో రెండవ మడతను విప్పిన చార్ట్ పేపర్ ఉంచండి. ఈ చార్ట్ పేపర్ మధ్యలో కర్రగుండా వెళ్లడానికి ఒక రంధ్రం చేయండి చిత్రం 6.9c లో చూపిన విదంగా విప్పిన చార్ట్ పేపర్ తో పేపర్ ప్లేట్ ను కప్పండి.
- మళ్లీ కాగితపు పలకను ఎత్తి, అలా చేయడానికి అవసరమైన ప్రయత్నాన్ని అనుభవించండి.
- మడిచిన లేదా విప్పిన చార్ట్ పేపర్ ను కప్పి ఉంచినప్పుడు, ఏ సందర్భంలో ఎత్తడం సులభం అవుతుంది?

మడిచిన చార్ట్ పేపర్ తో కప్పిన దానికంటే, విప్పిన చార్ట్ పేపర్ తో కప్పినప్పుడు పేపర్ ప్లేట్ ని ఎత్తడానికి ఎక్కువ శ్రమ అవసరమని మీరు గమనించి ఉంటారు. మనం పేపర్ ప్లేట్లు విప్పిన చార్ట్ పేపర్ తో కప్పినప్పుడు కవరింగ్ షీట్ యొక్క వైశాల్యం పెరుగుతుంది. పేపర్ ఎత్తడానికి అవసరమైన ప్రయత్నం పెరుగుతుంది. కవరింగ్ షీట్ బరువు మారలేదు అని గమనించండి. దీని నుండి మీరు ఏమి ఊహించగలరు? ఈ పరిశీలనల నుండి కవరింగ్ షీట్ పైగాలి బలాన్ని చూపుతుందని, ఇది పేపర్ ప్లేట్లు ఎత్తడం కష్టతరం చేస్తుందని మనం ఊహించవచ్చు. అంతేకాకుండా కవరింగ్ షీట్ల వైశాల్యం పెరిగే కొద్దీ ఈ శక్తి పెరుగుతుంది అంటే గాలి పేపర్ ప్లేట్ పైబలాన్ని ప్రయోగిస్తుందని దాన్ని కప్పి ఉంచే షీట్ వైశాల్యం పెరిగే కొద్దీ ఇది పెరుగుతుంది. యూనిట్ వైశాల్యానికి బలం, ఒత్తిడి కాబట్టి, గాలి పేపర్ షీట్ పైఒత్తిడిని చూపుతుందని మనం నిర్ధారించవచ్చు. వాస్తవానికి గాలి అన్ని వస్తువుల పై ఒత్తిడిని కలిగిస్తుంది. మన చుట్టూ ఉన్న గాలి ద్వారా కలిగే ఒత్తిడిని వాతావరణ పీడనం అంటారు.



చిత్రం 6.9 విప్పిన చాట్ పేపర్ తలకిందులుగా ఉన్న కాకితపు ప్లేట్

© SCERT NOT TO BE REPUBLISHED

మీరు బెలూన్ లోనికి గాలి ఊదినపుడు, అది ఉబ్బిపోతుందని మీరు అనుభవించి ఉంటారు. ఎందుకంటే బెలూన్ లోపల నిండిన గాలి, బలూన్ గోడలపై ఒత్తిడిని కలిగిస్తుంది. (చిత్రం 6.10) గాలి అన్ని దిశలలో ఒత్తిడిని కలిగిస్తుందని మనం చెప్పగలమా? అవును, అందుకే బెలూన్ అన్ని దిశల్లో విస్తరిస్తుంది. గాలి ఊదిన బెలూన్ ను నోరు మూయకుండా ఉంచినప్పుడు ఏం జరుగుతుంది? బెలూన్ నుండి గాలి బయటకు వస్తుంది. బెలూన్ నుండి గాలి ఎందుకు బయటకు వస్తుంది.




చిత్రం 6.10 బెలూన్ ఊదుతున్న అమ్మాయి

వాతావరణ పీడనం ఎంత పెద్దదో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? కింది కార్యాచరణను నిర్వహించడం ద్వారా దీని పరిమాణం గురించి ఒక ఆలోచన చేద్దాం.

కార్యాచరణం: 6.4 మనం దీనిని అమలు చేద్దాం

- మంచి నాణ్యత గల రబ్బరు సక్కర్ తీసుకొని దానిని మృదువైన, చెదునైన ఉపరితలం పైగట్టిగా నొక్కండి. (చిత్రం 6.11) అది ఉపరితలంపై అతుక్కుపోతుందని మీకు తెలుసా?
- ఇప్పుడు దాన్ని బయటకు తీయడానికి ప్రయత్నించండి.
- బయటకు తీయడం మీకు కష్టం అనిపిస్తుందా?



చిత్రం 6.11 సక్కర్(పిడి గల మూత)

మనం సక్కర్ ను నొక్కినప్పుడు దాని కప్పు మరియు దానిని ఉంచిన ఉపరితలం మధ్య ఉన్న గాలి లో ఎక్కువ భాగం బయటకు నెట్టు వేయబడుతుంది మరియు దానిలోని గాలి పీడనం తగ్గుతుంది. గాలి పీడనం సక్కర్ లోపల, గాలి కలిగించే పీడనం కంటే ఎక్కువగా ఉండటం వలన సక్కర్ ఉపరితలానికి అతుక్కుపోతుంది. సక్కర్ ను ఉపరితలం నుండి లాగడానికి వర్తించే శక్తి, సక్కర్ వెలుపల మరియు సక్కర్ లోపల మధ్య పీడన వ్యత్యాసాన్ని అధిగమించే బలంగా ఉండాలి.

వాతావరణ పీడనం ఎంత ఎక్కువగా ఉంటుందో మీకు తెలుసా 15cm x 15cm విస్తీర్ణంలో వాతావరణం గాలి స్తంభం కలిగించే శక్తి 225 కిలోల(2250N) ద్రవ్యరాశి ఉన్న వస్తువుపై గురుత్వాకర్షణ శక్తికి దాదాపు సమానం. ఈ బరువు కింద మనం నలిగిపోవడానికి కారణం మన శరీరాల లోపల ఒత్తిడి కూడా వాతావరణం పీడనానికి సమానంగా ఉంటుంది. ఇది బయట నుండి వచ్చే ఒత్తిడిని సమతుల్యం చేస్తుంది మన శరీరం లోపల ఒత్తిడి శరీరంలోని కణజాలాలు మరియు అవయవాలలో ద్రవాలు మరియు వాయువుల కదలిక వల్ల కలుగుతుంది.

© KTBS NOT TO BE REPUBLISHED

ఒక అడుగు ఒక అడుగు ముందుకు


పీడనం యొక్క SI యూనిట్ N/M^2, దీనిని పాస్కల్ (Pa) అని కూడా పిలుస్తారు. అయితే వాయు పీడనం యొక్క ఆచరణాత్మక యూనిట్ మిల్లి బార్ (mb), ఇది 100 Pa కు సమానం వాయుపీడనాన్ని హెక్టోపాస్కల్ (hpa)లో కూడా వ్యక్తీకరిస్తారు. ఇది 100 Pa కు సమానం.



6.3 గాలినిర్మాణం

కొన్ని రోజులలో గాలి బలంగా వీస్తుందని, మరికొన్ని రోజుల్లో ప్రశాంతంగా ఉంటుందని మీరు గమనించే ఉంటారు. కొన్నిసార్లు గాలి చాలా బలంగా వీచి ప్రాణాలకు, ఆస్తికి నష్టం కలిగిస్తుంది.

గాలితో నింపిన బెలూన్ ను మూతి మూయకుండా ఉంచినప్పుడు, బెలూన్ నుండి గాలి బయటకు వెళుతుందని మీరు చూసి ఉంటారు. సెకిల్ ట్యూబ్ పంచర్ అయినప్పుడు, గాలి బయటకు వెళ్లే ట్యూబ్ కదిలి కూలిపోతుందని గుర్తించుకోండి. ఈ రెండు సందర్భాల్లోనూ గాలి అధిక పీడన ప్రాంతం నుండి అల్పపీడన ప్రాంతానికి కదులుతుందా?




క్రింది కార్యాచరణ నుండి తెలుసుకుందాం.

©KTBS NOT TO BE REPUBLISHED

కార్యాచరణ 6.5 : మనం దీనిని గమనించండి

- సన్నని రబ్బరుతో చేసిన రెండు ఒకే రకమైన బెలూన్లు మరియు ఒక తాగే స్ట్రాను తీసుకోండి.
- స్ట్రా యొక్క ఒక చివర ఒక బెలూన్ లోకి చొప్పించి, దానిని రబ్బర్ బ్యాండ్ లేదా దారంతో భద్రపరచండి.
- ఇప్పుడు రెండవ బెలూన్ ను గాలితో నింపి గాలి బయటకు రాకుండా దానిని మూతిని మీ వేళ్ళతో పట్టుకోండి.



చిత్రం 6.12 గాలి అధిక పీడన ప్రాంతం నుండి అల్పపీడన ప్రాంతానికి కదులుతుంది.

- గాలితో నిండిన బెలూన్ మెడలోకి స్ట్రా యొక్క ఫ్రీ కొనను చొప్పించి, రబ్బర్ బ్యాండ్ లేదా దారంతో భద్రపరచండి. స్ట్రాను దానిలోకి చొప్పించినప్పుడు, బెలూన్ నుండి గాలి లీక్ కాకుండా చూసుకోండి. ఇప్పుడు మీరు గాలితో నింపిన బెలూన్ లోపల మరొక చివరన కలిగి ఉంటారు. చిత్రం 6.12 లో చూపిన విధంగా.

- బెలూన్లలో ఏం జరుగుతుందో ఊహించండి.
- రెండు బెలూన్లకు ఏం జరుగుతుందో గమనించండి ఊహించినట్లుగానే జరిగిందా?
- బెలూన్ల పరిమాణంలో ఏదైనా మార్పు గమనించారా? మీ పరిశీలనలను రాయండి


బెలూన్ల పరిమాణంలో మార్పుకు కారణం ఏమిటి? గాలిని నింపిన బెలూన్ కంటే గాలితో నింపిని బలుపున్లో గాలి పీడనం ఎక్కువగా ఉంటుంది ఫలితంగా కొంత గాలి గాలితో నింపిన బెలూన్ కి తరలిస్తుంది, ఫలితంగా రెండు బల్లులు పరిమాణంలో మార్పులు సంభవిస్తాయి.

కొంత సమయం తర్వాత రెండు బెలూన్లు దాదాపు ఒకే పరిమాణానికి చేరుకుంటాయని మరియు గాలి ప్రవాహం ఆగిపోతుందని మీరు గమనించారా? గాలి ప్రవాహం ఎందుకు ఆగిపోతుంది? గాలితో నింపబడిన బెలూన్ లోకి గాలి పీడనం గాలిలో నింపబడిన బెలూన్ లోనికి పీడనం కంటే ఎక్కువగా ఉండే వరకు గాలి ప్రవాహం కొనసాగుతుంది. ఈ రెండు బెలూన్లలో ఒత్తిడి సమానంగా మారినప్పుడు గాలి ప్రవాహం ఆగిపోతుంది. ఈ దశలో రెండు బెలూన్లు దాదాపు ఓకే పరిమాణంలో ఉంటాయి, అందువల్ల గాలి అధిక గాలి పీడనం ఉన్న ప్రాంతం నుండి తక్కువ గాలి పీడనం ఉన్న ప్రాంతానికి కదులుతుందని మనం నిర్ధారించవచ్చు.

మీరు ఈ నిర్ణయాన్ని కుతుహలం 7వ తరగతిలో చదివిన సముద్రపు గాలి మరియు భూమి గాలి దిశలలో అనుసంధానించవచ్చు. పగటిపూట భూమి నీటి కంటే వేగంగా వేడెక్కుతుంది కాబట్టి, భూమి పైన ఉన్న గాలి వెచ్చగా మరియు తేలికగా మారుతుంది. అందువల్ల, అది పైకి లేచి, అల్పపీడన ప్రాంతాన్ని సృష్టిస్తుంది. సముద్రం లోని అధిక పీడన ప్రాంతం నుండి గాలి భూమి పైఅభివృద్ధి చెందుతున్న అల్పపీడనాన్ని గల ప్రాంతానికి వీస్తుంది. ఫలితంగా సముద్రపు గాలి వీస్తుంది. రాత్రి సమయంలో నీరు భూమి కంటే వెచ్చగా ఉంటుంది అందువల్ల, సముద్రం పైన అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. ఫలితంగా భూమి నుండి సముద్రం వైపు గాలివీస్తుంది. దీని వలన భూ గాలి వీస్తుంది. అందువల్ల

భూమి మరియు సముద్రం పైపీడన వ్యత్యాసాల కారణంగా, భూమి గాలి మరియు సముద్రపు గాలి ప్రధానంగా ఉంటుంది.

© KTBS NOT TO BE REPUBLISHED



6.4 అధిక వేగపుగాలుల ఫలితంగా వాయు పీడనం తగ్గుతుంది.

కార్యాచరణం 6.6 గమనించండి

- ఒకే పరిమాణంలో ఉన్న రెండు బెలూన్లు తీసుకోండి.
- రెండు బెలూన్లను పెంచి వాటికి తీగలను కట్టండి.
- రెండు బెలూన్లను ఒక కర్రకు వేలాడదీయండి. వాటి మధ్య 6–10 cm ఖాళీ ఉంచండి . (చిత్రం 6.13)
- ఇప్పుడు బెలూన్ల మధ్య ఉన్న ఇరుకైన ప్రదేశంలోకి గాలిని ఊదండి.
- బెలూన్లకు ఏమవుతుంది? మీ పరిశీలన రాసుకోండి.
- ఇప్పుడు గట్టిగా ఊదండి మరియు గమనించండి.




